


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

గురువారం 29 జనవరి 2026 పేజీలు 8



# నెయ్యి కల్తీ చేయలేదని ప్రమాణం చేస్తారా..

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

సూర్యప్రతినిధి, ఒంగోలు

నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల స్వామివారి ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ చేయలేదని, స్వామి వారికి ద్రోహం చేయలేదని నాటి ముఖ్యమంత్రి, నాటి తితిదే అధ్యక్షులు, వైకాపా నాయకులు ప్రమాణం చేయగలరా? అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ... నెయ్యిలో కల్తీ జరిగిందని, పాలే లేకుండా నెయ్యి తయారు చేశారని దర్యాప్తు సంస్థ సిట్ నిగ్గు తేల్చిన విషయమై వైకాపా నాయకులు ఏం సమాధానం చెప్తారన్నారు. నాడు తెలుగు దేశం పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడే కల్తీ లడ్డు వ్యవహారంపై

మిగతా 6లో



# కనిగిరికి రైలు దిశగా గ్రీన్‌సిగ్నల్

- గుంటూరు-కనిగిరి రైలు నడిపేందుకు మార్గం సుగమం
- నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పూర్తి నేపథ్యంలో సీఎంను కలసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి
- తక్షణమే పరిశీలించాలని రైల్వేశాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు

కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి – శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వే లైను పూర్తి కావడంతో గుంటూరు నుంచి కనిగిరి వరకు పూర్తిస్థాయి రైలు సేవలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ్ని కోరారు. అమరావతి లో సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ ఉగ్ర, గుంటూరు –కనిగిరికి రైలు ప్రారంభమైతే ఈ ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుందని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపార వర్గాలకు ఈ రైలు సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులతో జరగనున్న సమావేశానికి ముందుగానే ముఖ్యమంత్రిని కలిసి ఈ అంశంపై ఎమ్మెల్యే ఉగ్ర



వినతిపత్రాన్ని అందజేశారు. నడికుడి –శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు పూర్తయ్యాయని, ఈ మార్గంలో రైలు సేవ ప్రారంభించడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు రైలు నడిపే అవకాశాలను తక్షణమే పరిశీలించాలని రైల్వే శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కనిగిరిలో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణానికి త్వరలో టెండర్లు: మంత్రి నారా లోకేష్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిలో ట్రిపుల్ ఐటీ శాశ్వత భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు .ముఖ్యంగా కనిగిరిలో మంజూరైన ట్రిపుల్ ఐటీ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే కేటాయించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా, భవన నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. కనిగిరి ప్రాంత విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ భేటీపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, కనిగిరి చిరకాల కోరిక అయిన ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిశ్శబ్ద రక్షణ.. స్వాట్ నిఘా

- జిల్లాకు కవచంగా నిలిచిన స్వాట్ యోధులు
- నేరాల గుండెల్లోకి దూసుకెళ్లే శక్తి పోలీస్ స్వాట్ టీం
- సాధారణ పోలీసింగ్‌కు మించిన స్పెషల్ ఆపరేషన్స్
- ప్రాణాలను పణంగా పెట్టి ప్రమాదకర పరిస్థితుల్లో సేవలు
- ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగే స్వాట్ యోధులు

నేరస్తులు వణికేలా ప్రజలు నమ్మకంగా నిద్రపోయేలా ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండే ప్రత్యేక బలగమే పోలీసు స్వాట్ టీం. ఉగ్రవాద చర్యలు, హైరిస్క్ అరెస్టులు, బందీల విముక్తి వంటి అత్యంత సవాలుతో కూడిన ఆపరేషన్లలో స్వాట్ టీం కీలకపాత్ర పోషిస్తోంది. కఠిన శిక్షణే ఈ బృందానికి బలం. అయుధాలతో తిరిగే నేరస్తులు, గ్యాంగ్ కార్యకలాపాలు, బాంబు బెదిరింపులు, బందీలుగా ప్రజలను నిర్బంధించిన ఘటనలు ఇవన్నీ ప్రకాశం జిల్లా స్వాట్ టీం ఎదుర్కొనే సవాళ్లు. ప్రతి ఆపరేషన్‌కు ముందు సమగ్ర నిఘా, కచ్చితమైన వ్యూహంతో ముందుకు సాగుతూ ప్రాణనష్టం లేకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువస్తారు. నైట్ డ్రిల్స్, బిల్డింగ్ క్లియరెన్స్, క్లోజ్ కాంబాట్, ఆయుధ వినియోగంపై తరచూ శిక్షణ పొందుతూ ఎలాంటి పరిస్థితికైనా సిద్ధంగా ఉంటున్నారు. అత్యాధునిక ఆయుధాలు, బుల్లెట్‌ప్రూఫ్ గేర్, నైట్ విజన్ పరికరాలతో జిల్లా స్వాట్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోంది.



సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా ప్రజల భద్రతే పరమావధిగా, కనిపించకుండా కానీ ప్రభావవంతంగా విధులు నిర్వహిస్తోంది జిల్లా పోలీసు స్వాట్ టీం. అల్లర్లకు అవకాశం ఉన్న ప్రాంతాలు, సున్నితమైన గ్రామాలు, హైరిస్క్ ఆపరేషన్లు ఎదురైన ప్రతీసారి ముందుగా రంగంలోకి దిగేది ఈ ప్రత్యేక బృందమే. అత్యంత ప్రమాదకర నేరాల నియంత్రణ, బందీల విముక్తి, ఉగ్రవాద అనుమానాల పై నిఘా వంటి క్లిష్ట పరిస్థితుల్లో జిల్లా స్వాట్ టీం అప్రమత్తత కీలకంగా మారింది. కఠిన శిక్షణ, ఆధునిక ఆయుధాలు, సాంకేతిక నైపుణ్యంతో క్షణాల్లో నిర్ణయం తీసుకుని ప్రాణనష్టం లేకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చే సామర్థ్యం ఈ బృందానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. పండుగలు, ఎన్నికలు, కీలక సమావేశాల వేళ ప్రజలు ప్రశాంతంగా ఉండగలుగుతున్నారంటే ఆ వెనుక ప్రకాశం జిల్లా స్వాట్ టీం అహర్నిశలు చేసే నిఘా, జాగరణే కారణం. పేరు కోసం కాకుండా, బాధ్యత కోసం పనిచేసే ఈ యోధులు జిల్లాకు అచంచెల రక్షణగా

మిగతా 6లో

## గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు

వైన్‌షాపు నిర్వాహకుల ద్వారా గ్రామాలకు మద్యం తరలింపు

అధికారులు స్పందించి అక్రమ మద్యం అడ్డుకోవాలని విజ్ఞప్తి

6 లో...

## గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా వెంకటగౌతమి



ఒంగోలు, మేజర్‌న్యూస్: బుధవారం విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో ఎన్జీవో అధ్యక్షులు, ఏఎస్వో పిల్లి వెంకటరమణారెడ్డి కుమార్తె పిల్లి వెంకటగౌతమి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. గౌతమి ప్రస్తుతం వెలిగండ్ల తహసీల్దార్ కార్యాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. విడుదల చేసిన గ్రూప్ –2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా బంధువులు తెదేపా నాయకులు గాయం తిరుపతి రెడ్డి, స్నేహితులు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక వెబ్‌సైట్ అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష

**సూర్యప్రతినిధి, బాపట్ల**



"బాపట్ల సేవా సేతు" ద్వారా జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా కొరకు రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్ అమలు తీరుపై సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారానికి శ్రీకారం చుట్టామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధ్పుజూఫ్శ్రీఖ.జూ91.ఱశీవ అనే వెబ్ సైట్ ను ఆవిష్కరించామన్నారు. ప్రజలందరికీ ఈ వెబ్ సైట్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలోని విద్యార్థుల సమస్యలను గుర్తించి వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలన్నారు. మీ విలువైన విరాళాలిచ్చే దాతలకు వేదికగా ఈ వెబ్ సైట్ నిలుస్తుందన్నారు. వెబ్ సైట్ రూపొందించడంలో జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్ విశేషంగా కృషి చేశారన్నారు. బాపట్ల జిల్లాకు ప్రత్యేకంగా లోగో రూపొందించాలన్నారు. ప్రజలకు నిరంతరం ఈ వెబ్ సైట్ అందుబా టులో ఉంచాలని సూచించారు. ప్రాథమికంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, బాలసదన్, బదిరుల పాఠశాల విద్యార్థులకు అవసరాలను గుర్తించి నిక్షిప్తం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి కె సత్యనారాయణ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్బులు, బీసీ సంక్షేమ అధికారిని శివలీల, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పి యశ్వంత్, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి అండగా టిడిపి: శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని పులిగడ్డ వారి పాలెం లో బుధవారం నూతన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అనారోగ్య కారణంగా హాస్పటల్లో చికిత్స చేయించుకున్న కొంతమందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషాడపు కుమారస్వామి, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, డిసి అధ్యక్షులు ఎంఆర్కే మూర్తి, దివి రాంబాబు, విస్సాం శెట్టి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, సొంటి కోటయ్య, వీరంకి వెంకట శివ, పేరం శంకర బాబు, పోగోలు తిరుపతయ్య, తాతా సీతయ్య, కన్నయ్య మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



## తమిళనాడు మండల పరిషత్ అధికారుల సందర్శన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంను తమిళనాడు కు చెందిన పంచాయతీ రాజ్ డిపిఓలు, బిడివోలు, ఉపాధిహామీ పథకం అధికారులు, డీఆర్డీఎస్ శాఖలకు చెందిన 29 మంది మండల స్థాయి అధికారులు బాపట్ల ఈటిసి ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సందర్శిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,నిర్వహిస్తున్న రికార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఏపీఓ శ్యాం,బాపట్ల ఈటిసి ఫ్యాకల్టీలు లలిత,రామకృష్ణ డిప్యూటీ ఎంపీడీఓ లు ఐనంపూడి శ్రీనివాసరావు, డి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎలక్ట్రిషన్స్.1880 వ సంవత్సరం థామస్ అల్వా ఎడిషన్ బల్బ్ ఎలిగించి ప్రపంచంలో ఒక గొప్ప మనిషి నిలిచాడు అలానే థామస్ ఆల్వా ఎడిషన్ వెలిగిచ్చినావా బల్బును అదే వృత్తిగా పదిమందికి వెలుగు ఇస్తున్న ఎలక్ట్రిషన్ కార్మికులు.బాపట్ల పట్టణంలో పెయింటర్స్ కాలనీ ఎలక్ట్రిషన్ యూనియన్ వద్ద మంగళవారం పండుగగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఒక ఇద్దరిని కార్మికులను సన్మానించుకున్నారు. జనవరి 27న ఎలక్ట్రిషన్ డే గా ప్రభుత్వం గుర్తించి ప్రకటించాలని అలానే బి ఓ సి కార్డు ద్వారా అంద వలసిన ఫలితాలు ప్రభుత్వం అందజేయాలని కార్మిక శాఖ మాచువర్యులకి విన్నవించుకోవడం జరిగింది. ఇంకా ఈఎస్ఐ కూడా అందచేయాలని ది బాపట్ల పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ సభ్యులు, ఎలక్ట్రిషన్స్ అందరూ పాల్గొన్నారు.

## నేడు లక్ష తులసి పూజ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి పండుగ సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారికి లక్ష తులసి పూజ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.రంగరాజు బుధవారం తెలిపారు. మండల పరిధిలోని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా ఆయన కోరారు.

## మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి: అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మారుమూల గ్రామాల సైతం అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలం లోని తుమ్మలపాలెం, ఆరుంబాక పంచాయితీలలో ఉన్న కామినేని వారి పాలెం, పులిగడ్డవారిపాలెం, పొదిలి వారి పాలెం గ్రామాలను అనుసంధానం చేస్తూ ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ గ్రాంట్ ద్వారా 1 కోటి 50 లక్షల రూపాయలతో తారు, సిమెంటు రోడ్ నిర్మాణానికి బుధవారం పులిగడ్డ వారి పాలెం లో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనగాని శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మత్తి భాస్కర్, చెరుకుపల్లి మండల పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పుషాడపు కుమారస్వామి, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు మొహమాటం రాధాకృష్ణ మాస్టర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, కొనకాల రవి కిరణ్, యూనిట్ ఇంచార్జ్ ఈ ఊరి దుర్గాప్రసాద్, ఆరుంబాక గ్రామ పార్టీ అధ్యక్షులు గాదే సాంబశివరావు, రావూరి అప్పయ్య, దాసరి శ్రీనివాసరావు, అనగాని ఆంజనేయులు, బొలగాని సుబ్బారావు, పీటా వెంకటేశ్వరరావు, పీటా న్యూటన్, యేమినేని కోటయ్య స్వామి, ప్రసాద్, త్రినాథ్, రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆయుష్మాన్ భవన్ శంకుస్థాపన



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు కృషి మార్టూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల నందు ప్రజా సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య విభాగం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 22 లక్షల గ్రాంట్ మంజూరు తో ఆయుష్ మాన్ భవన నిర్మాణం చేయుటకు ఈ రోజు మార్టూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల నందు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి, షేక్ ఫారుక్, ప్రాథమిక వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కామినేని జనార్దన్, మార్టూరు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తొండెపు ఆది నారాయణ,బాపట్ల జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు, వివిధ విభాగాల వైద్యులు అశోక్ రెడ్డి, గార్గేయి, భాను చందర్, కిషోర్ కుమార్, సాయి ప్రసాద్, అంజమ్మ, తనూజ, కాకోలు వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాటి నాగేశ్వరావు, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోపూరి శ్రీనివాసరావు, గన్నవరం బుడే, యూనిట్ కో కన్వీనర్ సకల ఆంజనేయులు, సాంబశివరావు, మందపాటి అంజయ్య, విజయకుమార్, బాబి నాయక్, విజయ్ కుమార్ నాయక్, జంపని సాంబశివ రావు, మురికిపూడి ప్రభు దాసు, షేక్ మస్తాన్ వలి, వెంకట నారాయణ, తమ్ములూరి యలమంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యం నిండు బాలింత మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల శంకర్ లాప్రోస్కోపీ అండ్ ఇన్ ఫెసిలిటీస్ హాస్పిటల్ లో డెలివరీ నిమిత్తం పండిలనేని సౌమ్య అనే మహిళ హాస్పటల్లో చేరారు మరుసటి రోజు ఉదయం 6 గంటలకు డాక్టర్ రామకృష్ణ హనుమాన్ సిజేరియన్ చేసి ఆడబిడ్డను తీసి పసిపాపను రూములో చేర్చి తల్లిని ఐసియులో రాత్రి వరకు వైద్యం చేస్తూ ఉంచారు. సౌమ్య తల్లిదండ్రులు సౌమ్యకి ఎలా ఉందని డాక్టర్లను ప్రశ్నించగా సీరియస్ గా ఉంది అని డాక్టర్లు తెలిపి గుంటూరుకు తీసు కువెళ్లాలని మా అంబులెన్సే వస్తుందని తెలపడంతో అంబులెన్స్ లో గుంటూరుకు తరలించే క్రమం లో సౌమ్య మృతి చెందడం జరిగింది. సౌమ్య మృతికి కారణం వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవా లని ప్రజాసంఘాలు బాపట్ల డిఎం హెచ్ ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహి ంచారు. బాధ్యత కుటుంబానికి పసిపాపకు తగు న్యా యం జరిగేలా చూస్తామని డిఎంహెచ్ఓ తెలిపారు.




## కూరగాయల మార్కెట్ ఏర్పాటు

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తూ బస్టాండ్ సెంటర్ సమీపమున నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ ను నక్కా ఆనందబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు కొల్లూరు మండల మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అద్దంకి మున్సిపల్ సమావేశంలో మిగులు బడ్జెట్‌కు ఆమోదం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపల్ సమావేశంలో మిగులు బడ్జెట్ కు పాలకమండలి ఆమోదించింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన సమావేశం బడ్జెట్అంచనాలతో కూడిన అజెండాను సభ్యులకు ముందుగానే అందించారు. ప్రారంభ నిల్వ, జమలు కలిపి మొత్తం రూ. 36,26,29,840లు కాగా ఖర్చులుగా రూ. 24,27,65,000లు తేల్చారు. దీంతో రూ.11,98,64,840ల మిగులు బడ్జెట్ ప్రతిపాదనల్ని సభ్యులు ఆమోదించారు. అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, కమిషనర్ డి. రవీంద్ర,మేనేజరు వి.శ్రీదేవి, ఏఈ జీ. లోకేష్, పురపాలక అధికారులు పాల్గొన్నారు.



## అనంత భోగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్‌గా దొడ్డపనేని రమేష్

కొల్లూరు మేజర్‌న్యూస్: గంగా పార్వతి సమేత అనంత భోగేశ్వర స్వామి దేవస్థాన నూతన పాలక మండలని బుధవారం ఎన్నుకున్నారు. దేవస్థాన చైర్మన్ దొడ్డపనేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆయనతోపాటు మొత్తం తొమ్మిది మంది సభ్యులచే ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సమక్షంలో ఎండోమెంట్ ఈవో సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎఫ్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



వెలిగండ్ల, మేజర్ న్యూస్: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఎంజి ఎన్ఇవర్‌జీని యథా తథంగా కొనసాగించా లని, ఎఫ్ఎలకు కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి ఫిబ్రవరి 12న జరిగే సమ్మెకు నోటీసు ఏపీవో శ్రీనివాస నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనాలు అమలు చేయలేదని, ప్రభుత్వం పథకాలు అన్నింటికీలతో ఎఫ్ఆల్టో వెట్టిచాకిరి చేస్తున్నారని, నెలకు కేవలం రూ.5700లు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని, గత ఎనిమిదేళ్లుగా వేతనాలు కూడా పెంచలేదని, ప్రభుత్వాలు మారినప్పు డల్లా వేలాది మంది ఎఫ్ఎలను రాజకీయ కారణాలతో ఉద్యోగాలు నుండి తొలగిస్తున్నారని, నిత్యం అభద్రత ఎఫ్ఏలు బతకాల్సి వస్తుందని వారన్నారు. అర్హులైన ఎఫ్బిలకు టిఏ కంప్యూటర్ ఆపరేటర్ తదితర ప్రమోషన్లు కల్పించాలని ఉపాధి కూలీలకు పని దినాలు 200 రోజులకు పెంచాలని యంత్రాల వినియోగం నిషేధించా లని కూలీలకు వేతనం రోజుకి 600 చెల్లించాలని మొదలగు డిమాండ్ల పరిష్కారానికి సమ్మెలో అందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బ్రహ్మయ్య, మాలకొండయ్య, సురేష్, శ్రీధర్, తిరుపతయ్య, అంకయ్య, మోషే తదితరులు పాల్గొన్నారు.

# మోతుకూరి రవీంద్రకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రూప్-2 ఫలితాల్లో ఒంగోలుకు చెందిన మద్దిరాలపాడు ప్రైమరీ స్కూల్లో పని చేస్తున్న మోతుకూరి రవీంద్ర మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికైయ్యారు. ఈసంద ర్భాన్ని పురస్కరించుకొని ఒంగోలు శ్రీహర్షిణి విద్యాసంస్థల, వారి మిత్రుల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరి గింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీహర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మోతూర్కి రవీంద్ర ఒక సామాన్య కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఉపాధ్యాయ వృత్తి లోనికి వచ్చి అంతటితో ఆగకుండా ఎంతో మందికి ఆదర్శంగా ఈ రోజున మున్సిపల్ కమిషనర్‌గా ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల తహసి ల్దార్ పసుపులేటి మురళి మాట్లాడుతూ రవీంద్ర చాలా తెలివి కలిగిన వ్యక్తి ఒక మంచి ఉన్నతమైన పదవిలో నా మిత్రుడు ఉన్నందుకు చాలా సంతోషించదగ్గ విషయమని తెలియ జేశారు. కార్యక్రమంలో టంగుటూరు మండల ఎంఈవో ఆనందరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ మన్నం శ్రీనివాసరావు, ఏపిటిసిఏ జిల్లా ప్రెసిడెంట్ అజయ్ కుమార్, శ్రీహర్షిని విద్యాసంస్థలు డీన్ దారి ఆంజనే యులు, జీఎం శివరాం, వారి మిత్రులు రాంబాబు సురేష్, భాస్కర్, ఆంజనేయులు, శ్రీహర్షిణి విద్యాసంస్థల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని మోతుకూరి రవీంద్ర బాబుకి అభినందనలు తెలియజేశారు.

# రహదారి భద్రతపై అవగాహన



కందుకూరు, మేజర్ న్యూస్: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా కందుకూరు లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యశాలల నందు మంచి ప్రదాత చట్టం(గుడ్ సమారిటన్ ల) గురించి అవగాహన కల్పిస్తు వాల్ పోస్టర్‌ను అంటించుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారి ప్రమాదం జరిగినప్పుడు స్పాట్లో ఉన్న ప్రజల యొక్క సహాయం ఎంతో ముఖ్యమని కానీ దురదృష్టవ శాత్తు ప్రతి నలుగురిలో ముగ్గురు సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. దానికి కారణం వారిలో మాన వత్వం లేక కాదు సహాయం అందించిన తర్వాత హాస్పి టల్ నుంచి గాని పోలీసుల నుంచి గానితర్వాత రోజుల్లో విచారణ కారణంగా కాని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్న భయం చేత మాత్రమే నని, ఇప్పుడు అటువంటి భయం లేని పెట్టుకొని అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ సూప ర్నెంట్ డా ఇంద్రాణి, కోటిరెడ్డి నర్సింగ్ హోం డాక్టర్ సాకేత్ ఆర్టీసీ ఎంఎఫ్, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బాచిన గరటయ్య



కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని రావి నూతల గ్రామానికి చెందిన మోపర్తి లక్ష్మీకాంతమ్మ ఇటీవల మృతిచెందగా బుధవారం జరిగిన ఆమె దశదినకర్మకు అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆయన టిడిపి బ్యాంకు మాజీ చైర్మన్ ఈగల మోహన్ కుర్రవాణి పాలెం సర్పంచ్ నా దెండ్ల దశరథ రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. బుధవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డులో వడ్డెపాలెం, కొత్తపేట, ఆర్‌టీసి డిపో తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ వార్డులో పారిశుధ్యం, నీటి సరఫరా గురించి ప్రజలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్యల గురించి తెలుసుకుని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. నాగుల చెరువు నుంచి పారేటువంటి మెయిన్ డ్రైన్ గురించి ప్రణాళికను సిద్ధం చేయమని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాలపాడు వద్ద లారీ ఢీకొని వ్యక్తి మృతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అద్దంకి నార్కెట్పల్లి హైవేపై కొమ్మలపాడు ఏల్చూరు గ్రామాల మధ్య లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది సంతమాగులూరు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య ఇచ్చిన సమాచారం మేరకు పల్నాడు జిల్లా వినుకొండ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు అద్ద రోడ్డు నుండి కొమ్మలపాడు వెళుతుండగా వెనుక నుండి వచ్చిన లారీ ఢీకొనడంతో వెనుక టైర్ కిందపడిన శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతించాడు బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో తన తల్లిదండ్రులను చూసేందుకు బయలుదేరి మృత్యువాత పడ్డాడు ఆయన భార్య గుంటుపల్లి సైదా రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మేదర మెట్ల పట్టాభి రామయ్య తెలిపారు

## కె.వి.పాలెంలో స్వచ్ఛ రథం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం కూనాంనేనివారపాలెం గ్రామంలో స్వచ్ఛరథం పై ఎం. పి. పి.,స్కూల్ నందు విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించి పొడి చెత్త ను వృధాగా పడివేయకుండ స్వచ్ఛ రథం ధ్వారా 17 రకముల ప్రొవిజన్స్ మరియు 9 రకముల లోహపు వస్తువులకు ధనము పోదవచ్చును అని అవగాహనా కల్పించి పిల్లలు ధ్వారా తల్లి తండ్రి లకు సమాచారం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమినేని. ప్రసాద్ రావు ఎం.పి.టి.సి ., వేమా. అశ్వని, విద్య కమిటీ వైస్ చైర్మన్ బి.ప్రభాకర్, కె.వి పాలెం.,తెలుగు దేశం పార్టీ కన్వీనర్ పుట్ట.రాంబాబు, జనసేన సభ్యుడు పడిదపు. వెంకట్రావు ప్రిన్సిపాల్ ఎన్.పేరుసాహేబ్ పి. డి. ఓ..శ్యామ్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వై.యోగేష్ పాల్గొన్నారు

## మూడు రోజులు 35 కాలనీలకు నీటి సరఫరా నిలిపివేత

### కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని రంగారాయుడు చెరువు వద్ద రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున, అక్కడ పైప్‌లైన్‌లు మార్పు చేయాల్సి వస్తుందని, ఈనేపథ్యంలో వచ్చేనెల 3వతేది మొదలు 5వతేది వరకు అనగా మూడు రోజులపాటు నగరంలోని 35 ప్రాంతా లకు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పైప్‌లైన్‌లు మార్చే కార్యక్రమం వల్ల నీటి సరఫరా నిలిపివేసే ప్రాంతాల వివరాలను పత్రికలకు విడుదల చేశారు. గాంధీరోడ్డు, గానుగపాలెం, దక్షిణంబజార్, పత్తివారి వీధి, ఈమనిపాలెం, జక్రయ్యనగర్, ఎన్‌జిఓ హెూం, సిఆర్‌పి క్వార్టర్స్ ఏరియా, గొడుగుపాలెం ఏరియా, రాజాపానగల్ రోడ్డు ఏరియా, కేశవస్వామి పేట, దేవుడి చెరువు, భీమరాజు వారి వీధి,కోటవీధి, వంటకాలనీ, బండ్లమిట్ట ఏరియా, లంబాడిడొంక,బాలాజీరావు పేట, గాపాల్‌నగర్, కమ్మపాలెం, తూర్పు క్రిష్టియన్‌పాలెం, ఇందుర్తి నగర్, నీలాయపాలెం, ఇస్లాంపేట, క్లౌపేట, లారీలకుంట, కర్నూలురోడ్డు, శ్రీనగర్ కాలనీ 4వలైన్, మారుతినగర్ 4వలైన్, శ్రీనివాసకాలనీ, ఆంధ్రకేసరికాలనీ, శ్రీరామకాలనీ, సమతానగర్, సుజాత నగర్, రెవిన్యూకాలనీ, వెంకటేశ్వరకాలనీలకు మూడు రోజులపాటు తాగునీటి సరఫరా పూర్తిగా నిలపివేస్తున్నామని తెలిపారు. ఈ మార్పును ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని, ముందుగా సరఫరా అయ్యే నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## గ్రూపు-2 ఫలితాల్లో పోకూరు యువకుడి ప్రతిభ

కందుకూరు, మేజర్‌న్యూస్: వివిపాలెం మండలం పోకూరు గ్రామానికి చెందిన దమ్ము జయ సూర్య ఏ పి పిఎస్ సి విడుదల చేసిన ఫలితాలలో ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగంనకు ఎంపిక కావడం జరిగింది. ఒక చిన్న గ్రామంలో జన్మించి, క్రమ శిక్షణతో మెలుగుతూ, ఉత్తమ విద్యార్థిగా ఉంటూ చదువును నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో నిరంతరం కష్టపడి చదివి, ప్రతిష్టాత్మకమైన గ్రూప్-2 పరీక్షలో ఉద్యోగం సాధించడం చాలా ఆనందదాయకం. జయసూర్య తన లక్ష్యంతో పాటుగా తల్లి దండ్రుల కలను కూడా సాకారం చేయడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు అలాగే జయ సూర్యకు పలు ఉద్యోగ సంఘాలు అభినందనలు తెలియజేశారు.

**CHANGE OF NAME**

I, **MINNEKANTI ANITHA**, W/o. **Gangadhara Rao Divve**, Resident of D.No.2-55, main road, Near Sivalayam, Nagarajupalli Village, Martur Mandal, Bapatla dist. Here by declare that name of my spouse was mistakenly mentioned as **"GANGADHAR RAO DIVVE"** instead of **"GANGADHARA RAO DIVVE"** and name of place of birth was mentioned as **NAGARAJUPALLE** instead of **"NAGARAJUPALLI"**.

**పోయినవి**

బాపట్ల జిల్లా, నగరం మండలం, కొలగానివారిపాలెం గ్రామానికి చెందిన దాసరి నాగమల్లేశ్వరి భర్త శ్రీనివాసరావు అను నేను టైటిల్ హోల్డర్ ను. భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ట్రూ కాపీ పొందుటకు గాను గత సంవత్సరం నవంబరు 17వ తేదీన భట్టిప్రోలు వెళ్లడం జరిగింది. ఆ సందర్భంలో నాకు జిరాక్స్ అవసరార్థం భట్టిప్రోలు రథం సెంటర్ వద్దకు వెళ్ళినప్పుడు నా పత్రాలకు సంబంధించిన కవర్ మొత్తం భట్టిప్రోలు పరిధిలో ఎక్కడో తప్పిపోయినది/కనపడకపోయినది. ఆ కవర్లో నాకు సంబంధించిన పల్లెకోన గ్రామం తాలూకు పొలమునకు చెందిన ముఖ్యమైన ఒరిజినల్ దస్తావేజు డాక్యుమెంట్ నెం:558/2005 గిఫ్ట్ డిడ్ సర్వే నెం:81/2,8 2/2,83/3 వెరసి మొత్తం య 0.75 సెంట్ల మాగాణి భూమికి సంబంధించిన పత్రాలు కలవు అందులోని పత్రాలను ఇప్పటి వరకు విస్తృతంగా వెతికినప్పటికీ లభించలేదు. కావున ఎవరికైనా పత్రాలు లభించిన యెడల దయచేసి సమీప పోలీస్ స్టేషన్, లేదా నాకు (ఫోన్ నెం:81792 45478) తెలియజేయవలసిందిగా కోరుచున్నాను.

**ఇట్లు,**
**దాసరి నాగమల్లేశ్వరి,**
**కొలగానివారిపాలెం,**
**28/01/2026.**

# సుపరిపాలన అందించడమే ధ్యేయం: ఎమ్మెల్యే ఉగ్ర







కనిగిరి, మేజర్‌న్యూస్ :పామూరు మండలం ఇనిమెర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి భారీగా ప్రజల మద్దతు లభించింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు చూసి వైసీపీకి చెందిన 300 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఇనిమెర్ల గ్రామ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మినారాయణరెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులురెడ్డి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుగ్గిరెడ్డి జీవన్ రెడ్డి, 8 మంది వార్డు సభ్యులు ఉన్నారు. వీరితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు టీడీపీపై విశ్వాసం ప్రకటిస్తూ పార్టీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు .ప్రజలు కోరుకున్న మంచి పాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇనిమెర్ల గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి.నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బి.జయరామిరెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వరస్వామి నిత్య కళ్యాణం మహోత్సవం

బాపట్ల మేజర్‌న్యూస్: అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం నిత్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు.శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శ్రీ శ్రీనివాస సేవా సమితి త్యాగరాయ నగర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సుప్రభాత సేవ హోమం ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ వెంకటేశ్వర స్వామికి నిత్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 31 వ తారీకు సాయంత్రం ఏడు గంటలకు శాంతి హోమం ఫిబ్రవరి ఒకటో తేదీన శ్రీదేవి భూదేవి సమేత స్వామివారికి గరుడోత్సవం జరుగుతుందని శ్రీ శ్రీనివాస సేవా సమితి కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.



## సముద్రపు నాచు పెంపకంపై అవగాహన

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మత్యకార గ్రామాల గ్రూపు లీడర్లుకు సముద్రపు నాచు పెంపకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొత్తపట్నం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మత్యకార గ్రామాల గ్రూపు లీడర్లు, సభ్యులకు సముద్రపు నాచు పెంపకము పై శిక్షణా కార్యక్రమము జరిగినది. గ్రూపులోని ఆసక్తి ఉన్న సభ్యుల ను గుర్తించి సెర్ప్ ద్వారా ఆర్థిక సహాయము అందించుట జరుగుతుందని డిపియం రజనీకాంత్ తెలియజేశారు. సముద్రంలో కనీసం 30% నుండి 36 శాతం ఉప్పు నీటి శాతం ఉండే ఏరియాలో రాక్స్ ఏర్పాటు చేసి సముద్రపు నాచు ఏ విదముగా నాచు నాటి పెంచవలెనో టెక్నికల్ సలహాలు, సూచనలను మత్య శాఖ జాయింట్ డైరెక్టర్ .శ్రీనివాసరావు తెలియజేశారు. మండలంలోని మత్య కార గ్రామాలు గుండమాల, పిన్నివారి పాలెం, కె.పల్లెపాలెం., ఈతముక్కల, మడనూరు గ్రామాల నుండి గ్రూపు లీడర్లు, సభ్యులు, మండల ఎపియం బి.శ్రీనివాస ప్రసాద్, ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆషా, సిసిలు రామారావు, సుధాకర్ ఝాన్సీ, సమాఖ్య అధ్యక్షురాలు వి.ఏసమ్మ హాజరయ్యారు.

## బీసీ సంక్షేమంపై శాసనసభ జాయింట్ కమిటీ సమావేశం



చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ (దీజ ఔవశ్రీఝుతీవ) జాయింట్ కమిటీ సమావేశం అసెంబ్లీ హాల్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్ బీద రవిచంద్ర, కమిటీ సభ్యులైన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. సమావేశంలో బీసీ సంక్షేమానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, బీసీ సంక్షేమ పాఠశాలలు, ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్, ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు, సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎన్టీఆర్ విదేశీ విద్య, ఏపీ బీసీ స్టడీ సర్కిల్స్, బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలు, బీసీ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, ఎస్ఆర్ శంకర నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు, బీసీలకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై చర్చ జరిగి ంది.ఈ సమావేశంలో శాసనసభ అధికారులు, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అన్ని వసతులు: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ ర్ తెలిపారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే క్రీడా వసతుల మెరుగుదల కోసం సంబంధిత అధికారులకుఅవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో ఉన్న క్రీడా వసతులు, మౌలిక సదుపాయాల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల అమలు, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారిఅనుభవాలు, అవసరాలు, ఎదురవుతున్న సమస్యలను క్రీడాకారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీనివాసరావు, కోచ్‌లు, క్రీడాకారులు, స్టేడియం సిబ్బంది ఉన్నారు.

## డిప్యూటీ తహసీల్దారుగా ఎంపికైన కారంకి భార్గవి



నగరం, మేజర్ న్యూస్: ఇటీవల నిర్వహించిన ఎపిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో స్థానిక మండల పరిధిలోని ధూళిపూడి సౌత్ గ్రామపంచాయితీలోని కారంకివారిపాలెం గ్రామానికి చెందిన కారంకి భార్గవి 218 మార్కులు పొంది డిప్యూటీ తహశీల్దారుగా ఉద్యోగం పొందారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈమె తల్లిదండ్రులు శ్రీనివాసరావు-రాజేశ్వరిలకు ఇద్దరు సంతానం. తండ్రి పుట్టుకతో మూగవాడు కాగా, తల్లి వ్యవసాయ పనులు చేసికొంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ చదివించారు. కుమారుడు నవీన్ సచివాలయంలో ఉద్యోగం చేస్తుండగా, భార్గవి డిప్యూటీ తహశీల్దారు ఉద్యోగం సాధించారు. ప్రాథమిక విద్యను స్వగ్రామమైన కారంకివారిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోను, ఉన్నత విద్యను అద్దంకివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో బిఎస్సీ కంప్యూటర్స్ పూర్తి చేసి, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్లో గ్రూప్-2 శిక్షణ పొందారు. ఉన్నత స్థాయిలో ఉద్యోగం పొందిన భార్గవిని పలువురు అభిమానులు, బంధువులు, సన్నిహితులు అభినందిస్తూ గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య సంబరాలు చేసికొంటున్నారు.



## క్రమశిక్షణతో విద్య నేర్చుకొని ఉన్నతస్థాయికి చేరాలి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థుల కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదిగి కన్నతల్లిదండ్రులకు విద్యాబు ద్ధులు నేర్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చందలూరు పిహెచ్సి డాక్టర్ కేవీ శ్రీనివాసరావు కోరారు. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారి బి.రమాదేవి ,చందలూరు పీహెచ్‌సి డాక్టర్స్ కె.వి.శ్రీనివాసరావు, బి.బేస్లీ వై.రాణి పాల్గొన్నారు. డాక్టర్స్ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్, పెన్‌లను బహుమతులుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమంగా నిలవాలని ఆకాంక్షించారు.

## టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టిన విద్యాశాఖ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని స్థానికప్రభుత్వ ఉన్నతపాఠశాల దోర్నాలలో చదువుతున్న 10 తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రభుత్వం 100 రోజుల విద్యా ప్రణాళికను ఇవ్వడం జరిగింది. ఈ ప్రణాళిక ప్రకారం ప్రతి రోజు స్టడీ అవర్స్ నిర్వహించి, స్లిప్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ స్టడీ అవర్స్ సక్రమంగా హాజరైన విద్యార్థులను గుర్తించి, వారిని ఉపాధ్యాయులకు దత్తత ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆ విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో, మాట్లాడి, విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరడమైనది.ఈ రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దోర్నాల నందు స్టడీ అవర్స్ కాని, విద్యార్థులను గుర్తించి, వారు సక్రమంగా హాజరయ్యే ఉద్దేశంతో దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ , దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పి.శ్యామ్ ప్రసన్నతాంజలి విశేషమైన కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో, పాఠశాలలో నిర్వహించే స్టడీ అవర్స్ హాజరు కానీ కొంతమంది విద్యార్థులను గుర్తించి, వారిని స్వయంగా పాఠశాలకు తీసుకువచ్చి, వారికి అవసరమైన మార్గనిర్దేశం చేయడంతో పాటు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రామా నాయక్ , పాఠశాల ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులకు ధైర్యం చెప్పి, చదువుల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా పదో తరగతి (టెన్త్ క్లాస్) విద్యార్థులు చదువులకు హాజరుకాకుండా ఉన్న విషయాన్ని గమనించిన బి.మస్తాన్ నాయక్ , అలాంటి విద్యార్థినీ - విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి, వారి ఇళ్లకు స్వయంగా వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు ఎంత ముఖ్యమో, విద్య ద్వారానే మంచి స్థాయికి చేరుకోవచ్చని వివరించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులతో కూడా వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, భయాలను తొలగించారు.

# మచ్చలేని మనిషి ఇంటూరి

## వైసీపీ ఆరోపణలను ఖండించిన లింగసముద్రం టిడిపి నేతలు



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై, వైసిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ చేసిన ఆరోపణలను లింగసముద్రం టిడిపి నేతలు తీవ్రంగా ఖండించారు. మంచి మనిషి, అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ఎమ్మెల్యేపై పసలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లింగసముద్రంలో బుధవారం టిడిపి నేతలు మీడియాతో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అవినీతికి ఆస్కారం లేకుండా అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నిరంతర అభివృద్ధి కనిపిస్తోందని, ప్రజల ఆశీర్వాదాలు ఆయనకి మెండుగా ఉన్నాయన్నారు. అలాంటి మచ్చలేని ఎమ్మెల్యేపై బుర్రా మధుసూదన్ ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, 2019- 24 మధ్య వైసీపీ చేసిన దోపిడీని ఆయన గుర్తు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. కనిగిరిలో అన్నింటిలో అవినీతి చేసినందుకే, అక్కడినుంచి కందుకూరుకు ట్రాన్స్ఫర్ చేసిన సంగతి మరిచిపోవద్దని టీడీపీ నేతలు హెచ్చరించారు. వైసీపీ జడ్పిటిసి చెన్ను నళిని పద్మ, ఆమె భర్త ప్రసాద్ వ్యవహార శైలిపై టిడిపి నేతలు విరుచుకుపడ్డారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక భూములను కబ్జా చేశారని, బలవంతంగా ఆన్లైన్లో తమ పేర్లు మీద నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. చివరకు పీర్లచావిడి స్థలాన్ని కూడా వదిలిపెట్టలేదన్నారు. గతంలో వీరు చేసిన ఆగడాలపై విచారణ జరిపితే, మరికొన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, పార్టీ నాయకులు అడపా రంగయ్య, సొంపల్లి మనోహర్, షేక్ రఫీ, కరీముల్లా, గాలంకి ప్రసాద్, ఉన్నం వీరాస్వామి, కిలారి కొండయ్య, బోయిళ్ళ కొండప నాయుడు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వీడాలి

## ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసుల అధికారుల సమీక్షలో జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : విధుల్లో అలసత్వం వీడాలి, జిల్లాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు శ్రమించాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉమ్మడి ప్రకాశం, మార్కాపురం జిల్లాలోని కనిగిరి సబ్ డివిజన్‌లో పాటు ఒంగోలు, దర్శి డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఒంగోలులోని ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షా సమావేశానికి నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, హత్య కేసులు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్, రోడ్డు ప్రమాదాలు, దేవాలయాల వద్ద భద్రత ఏర్పాట్లు, అయా సబ్ డివిజన్‌లోని సిసికెమెరాల పనితీరు, ఎన్ఫోర్స్మెంట్, ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగ సొత్తు రికవరీ చేయాలని, అనుమానితుల వ్యక్తులను ఫింగర్ ప్రింట్ మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించి తనిఖీ చేయాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలి. సైబర్ నేరాలపై ప్రజలలో మరింత అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి స్కూల్, కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో శక్తి యాప్‌పై అవగాహన, శక్తి కాల్స్‌పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# నూతన జెసి పులి శ్రీనివాసులును కలసిన అన్నా రాంబాబు

సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం నందు నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడంతో జాయింట్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పులి శ్రీనివాసులని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు కలిసి అభినందనలు తెలిపారు. అన్నా వెంట పలువురు నాయకులు ఉన్నారు.





# ప్రజలకు చేరువుగా ఆయుష్ సేవలు: ఆర్డీడీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఆయుష్ సేవలు ప్రజలకు మరింతగా చేరువ చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ జి. పద్మజాతి తెలిపారు. బుధవారం ఆమె ఆధ్వర్యంలో ఏహెచ్‌ఎంఐఎస్ కార్యక్రమంపై ప్రకాశం, గుంటూరు, మార్కాపురం, నెల్లూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల ఆయుష్ శాఖ వైద్యాధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డిజిటలైజేషన్‌లో భాగంగా 84 లాప్‌టాప్‌లను వైద్యాధికారులకు అందజేశారు. ఈ డిజిటలైజేషన్ వలన రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా ఎక్కువ మంది రోగులు లబ్ధిపొందుతారని డాక్టర్ జి. పద్మజాతి తెలియజేశారు. కె.ప్రసన్నలక్ష్మీ, ఎవో, జీపీడి, కొలకలూరు, గుంటూరు జిల్లా, పి.వినోద్ బాబు, ఎంవో, జీడిపి, విరువూరు, నెల్లూరు వైద్యాధికారులు పాల్గొన్నారు. వీరికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణతో కూడిన శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు జిల్లా వైద్యాధికారులు, ఒంగోలు ప్రధాన కార్యాలయ సూపరిండెంట్ కె. కోటేశ్వరమ్మ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలులోనే ట్రిపుల్ ఐటిని కొనసాగించాలి

## ఎమ్మెల్యే బిఎన్‌కు విద్యార్థి జేఏసి జగదీష్ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోనే ట్రిబుల్ ఐటీని కొనసాగించాలని కోరుతూ సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్‌ని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కోరారు. బుధవారం బీఎన్‌ను మర్యాదపూర్వంగా కలిసి వినతి పత్రం అందజేశారు. 2016 ఎన్నో పోరాటాల ద్వారా తెచ్చుకున్న ట్రిబుల్ ఐటీని కనిగిరి ప్రాంతం బల్లిపల్లి విద్యార్థులు కూడా వ్యతిరేకిస్తున్న సంగతి ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు. ట్రిబుల్ ఐటీ కోసం విద్యార్థి జేఏసీ ఎంత పోరాటమైనా చేస్తుందని మంచినీటి సౌకర్యం లేని అడవి ప్రాంతంలో విద్యార్థులు చదువుకు దూరం అవుతారని, ఎట్టి పరిస్థితుల్లో ఒంగోల్లో 50 ఎకరాలు స్థలం ఉందని ఆ స్థలంలో ట్రిబుల్ ఐటీ సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాజీవ్, విద్యార్థి జేఏసీ నాయకులు కృష్ణ, సూర్య, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.





# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

## అలరించిన విద్యార్థినుల నృత్యాలు, విజేతలకు బహుమతులు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలోని పొందూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావుతో పాటు గ్రామ యంపిటిసి పమిడి నాగేశ్వరరావు, యాజమాన్య కమిటీ ఛైర్మన్ కొల్లూరి సుధాకర్, మాజీ ఛైర్మన్ కప్పగంతు జయరామయ్య, గ్రామ పెద్దలు ఏరువ ఆనంద్, పొటినేని రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.


# మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన దివ్యాంగుల సేవా సమితి బృందం

పొదిలి, మేజర్ న్యూస్: నగర పంచాయతీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మారుతీ రావును బుధవారం నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ ఆంజనేయులు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం కమిషనర్‌తో కలిసి నగర పంచాయతీ పరిధిలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగులకు సులభతరమైన ప్రవేశ మార్గాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. దివ్యాంగుల సమస్యల పట్ల కమిషనర్ మారుతీ రావు సానుకూలంగా స్పందించారు. అర్హులైన ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ ఫలాలు అందేలా



చర్యలు తీసుకుంటామని, నగర పంచాయతీ పరిధిలో వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహారావు, శ్రీను, సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




## ఉద్యాన పంటలకు ప్రభుత్వం చేయూత

### దర్శి ఉద్యాన శాఖ అధికారి ఎం.వెంకన్నబాబు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల శాఖలో యాంత్రికరణను ప్రోత్సహించేందుకు రైతులకు వివిధ యాంత్రికరణ పరికరాలను సబ్సిడీ ద్వారా అందజేస్తున్నట్లు దర్శి ఉద్యాన శాఖ అధికారి ఎం.రవి వెంకన్న బాబు తెలిపారు. మండలంలోని దారశీవారిపాలెం గ్రామంలో ఎస్సీ రైతులకు ఉద్యానవన శాఖ - డిఆర్‌డిఏ ద్వారా షెడ్ నెట్స్ మంజూరు చేసినందున ఆ షెడ్ నెట్స్‌లో కూరగాయలు, ఆకుకూరలు పండించే విధానం గురించి రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా పవర్ టీల్లర్స్, రోటోవేటర్లు, లీడర్, డ్రిప్ ఇరిగేషన్‌కు అనుబంధంగా పరికరాలు వంటి యాంత్రికరణ వస్తువులు అందుబాటులో ఉండినట్లు తెలిపారు. ఈ యాంత్రికరణ పరికరాలతో ద్వారా పంటలలో ఉత్పాదకత శక్తి పెరుగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, షెడ్ నెట్ ఏర్పాటు చేసుకున్న రైతులు కాకి తిరుపతయ్య, పామిశెట్టి విజయేందర్ రావు, రైతులు పాల్గొన్నారు.

## రూములు ద్వారా మార్తాండేశ్వర స్వామి దేవస్థానం ఆదాయం రూ.1,07,000లు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని శ్రీ మార్తాండేశ్వర స్వామి దేవస్థానమునకు సంబందించిన 11 షాపులకు నిర్వహించిన వేలం పాటలు ద్వారా నెలకు 1,07,000 రూపాయలు వేలం పాటలు ద్వారా ఆదాయం వస్తున్నట్లు ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. మార్తాండేశ్వర స్వామి దేవస్థానం కు సంబందించిన 10 రూములకు 11సంవత్సరములు లీజుకు ఇచ్చుటకు దేవాదాయ శాఖ ఉప కమీషనరు కెబి శ్రీనివాస్ సమక్షంలో సాయిబాబా దేవస్థానంలో బుధవారం టెండర్లు కం-బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. బహిరంగవేలం పాటలు ద్వారా 11షాపులకు నెలకు 1.07,000 ఆదాయం సమకూరుతుంది. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కొలిపర్తి మారుతీ కుమార్, సూపరిండెంట్ సుధాకర్, భైరవకోన చైర్మన్ వంశీ కృష్ణారెడ్డి, కందుకూరు 2 దేవస్థానములు గ్రూప్ ఈవో వి.రవీంద్రనాథ్, జె.పంగులూరు గ్రూపు దేవస్థానాలు ఈవో యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జ్వాలాముఖి అమ్మవారికి ఎమ్మెల్యే దామచర్ల దంపతులు ప్రత్యేక పూజలు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని పెళ్లూరు నందు శ్రీశ్రీశ్రీ గురునాధేశ్వర స్వామి సమేత శ్రీ జ్వాలాముఖి అమ్మవారి అనుగ్రహ శక్తిపీఠం నందు 19వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ డిజే దంపతులకు సాదర స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు, గ్రామ నాయకులు ఉన్నారు.

## గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు

**వైన్‌షాపు నిర్వాహకుల ద్వారా గ్రామాలకు మద్యం తరలింపు - అధికారులు స్పందించి అక్రమ మద్యం అడ్డుకోవాలని విజ్ఞప్తి**

పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు హద్దులు దాటుతున్నాయి. వైన్‌షాపుల నిర్వాహకులే స్వయంగా గ్రామాల్లోని బెల్టుదుకాణాలకు మద్యం సరఫరా చేస్తూ అక్రమ దందాకు ఊపిరిపోస్తున్నారు. మద్యం అమ్మకాలు గ్రామాల్లోని గల్లీల్లో బహిరంగంగా సాగుతున్నా సంబంధిత అధికారులు మిన్నకుండిపోతున్నారు. వైన్‌షాపుల నిర్వాహకులే నేరుగా వెళ్లి బెల్టు దుకాణాలకు మద్యం అందజేస్తుండటం గమనార్హం. ప్రతి బాటిల్‌పై నిర్ణీత ధరకు అదనంగా రూ.40 వసూలు చేస్తూ దోచుకుంటున్నారు. వైన్ షాప్ నిర్వాహకులు బాటిల్‌పై పది అదనంగా తీసుకుంటూ బెల్టు దుకాణాల వద్దకు అందజేస్తుండగా బెల్ట్ దుకాణాల నిర్వాహకులు మరో రూ.40 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా విక్రయాలు కొనసాగుతున్నా అరికట్టాల్సిన అధికారులు




కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి గ్రామాల్లో అక్రమ మద్యం తరలింపును అడ్డుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.







## నిశ్శబ్ద రక్షణ.. స్వాట్ నిఘా

**మొదటి పేజీ తరువాయి** నిలుస్తున్నారు. ప్రజలు నిద్రపోతున్నవేళ జిల్లా భద్రత కోసం మేల్కొనే స్వాట్ టీం సేవే ప్రకాశం జిల్లాకు నిజమైన భరోసా. కనిపించని ఈ రక్షణే, కనిపించే ప్రశాంతతగా మారి పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచుతోంది. సాధారణ పోలీస్ బలగాలకు అందని పరిస్థితుల్లో రంగంలోకి దిగేది స్వాట్ టీం. అత్యాధునిక ఆయుధాలు, ప్రత్యేక శిక్షణ, ఉక్కు నరాలు కలిగిన పోలీసులు ఇందులో భాగం.నేరస్తులు ఆయుధాలతో ఎదురుతిరిగే సందర్భాలు, బాంబు బెదిరింపులు, తీవ్రవాద అనుమానాలు, పెద్ద ఎత్తున అల్లర్లు జరిగే పరిస్థితుల్లో స్వాట్ టీమే మొదటి ఎంపికగా నిలుస్తోంది. ప్రతి ఆపరేషన్‌కు ముందు సూక్ష్మంగా రేకీ, మాక్ డ్రిల్స్, కమ్యూనికేషన్ ప్లాన్‌తో ముందుకు సాగుతారు. ఒక్క చిన్న పొరపాటు ప్రాణాలకే ప్రమాదంగా మారే వేళఢ క్రమశిక్షణ, సమన్వయమే వారి అసలైన ఆయుధం.ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే తమ కుటుంబాలకు దూరంగా, ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారు స్వాట్ సిబ్బంది. రాత్రి పగలు తేడా లేకుండా అప్రమత్తంగా ఉండే ఈ బృందం రాష్ట్ర భద్రతకు అప్రతిహత కవచంలా మారింది.

**అత్యంత ప్రమాదకర నేరాలపై ప్రత్యేక ఆపరేషన్స్**

సాధారణ పోలీసింగ్‌కు అందని అత్యంత ప్రమాదకర నేరాలపై దాడి చేయడమే పోలీసు స్వాట్ టీం ప్రధాన బాధ్యత. ఆయుధాలతో తిరిగే నేరస్తులు, గ్యాంగ్ వార్స్, బాంబు బెదిరింపులు, బందీలుగా ప్రజలను నిర్బంధించిన ఘటనలు వంటి హైరిస్క్ పరిస్థితుల్లో స్వాట్ టీం రంగంలోకి దిగుతుంది.ప్రతి ఆపరేషన్‌కు ముందు నేరస్తుల కదలికలు, ఆయుధ సామర్థ్యం, పరిసరాలపై సమగ్ర నిఘా నిర్వహించి వ్యూహాత్మకంగా చర్యలు చేపడతారు. క్షణాల్లో నిర్ణయం తీసుకొని, నష్టం లేకుండా నేరాలను అణిచివేయడంలో స్వాట్ టీం నైపుణ్యం ప్రత్యేకం. ఒక్క తప్పిదానికి అవకాశం లేకుండా అత్యాధునిక ఆయుధాలు, టాక్టికల్ గేర్‌తో ఆపరేషన్లు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలకు భద్రత కల్పిస్తోంది.

**కఠిన శిక్షణ, ఆధునిక ఆయుధాల వినియోగం**

స్వాట్ టీం బలానికి మూలం వారి కఠిన శిక్షణ. సాధారణ పోలీస్ శిక్షణకు మించి శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్షణాల్లో నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని తప్పకుండా ఛేదించేలా ఆయుధ వినియోగం, బిల్డింగ్ క్లియరెన్స్, క్లోజ్ కాంబాట్, రాత్రి ఆపరేషన్లపై తరచూ డ్రిల్స్ నిర్వహిస్తారు. అత్యాధునిక ఆయుధాలు, బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, నైట్ విజన్ పరికరాలు, టాక్టికల్ కమ్యూనికేషన్ సిస్టమ్స్‌తో స్వాట్ సిబ్బంది సిద్ధంగా ఉంటారు. సాంకేతికతతో పాటు క్రమశిక్షణను ఆయుధంగా మలుచుకుని ప్రతి ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించడంలో స్వాట్ టీం ముందుంటుంది.

**బందీల విముక్తి, ఉగ్రవాద నిరోధంలో కీలక పాత్ర**

ప్రజల ప్రాణాలు నేరస్తుల చేతుల్లో చిక్కుకున్న క్షణాల్లో ఆశగా నిలిచేది పోలీసు స్వాట్ టీమే. బందీలను నిర్బంధించిన ఘటనలు, ఆత్మాహుతి దాడుల ముప్పు, ఉగ్రవాద అనుమానాలతో కూడిన పరిస్థితుల్లో అత్యంత జాగ్రత్తగా ఆపరేషన్లు నిర్వహిస్తూ ప్రాణనష్టం లేకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువస్తారు.క్షణక్షణం మారే పరిస్థితులను అంచనా వేస్తూ నేరస్తులతో చర్చలు, వ్యూహాత్మక దాడులు, టెక్నాలజీ ఆధారిత నిఘాతో స్వాట్ టీం ముందుకు సాగుతుంది. ఉగ్రవాద కార్యకలాపాలకు ముందే అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా రహస్య ఆపరేషన్లు నిర్వహిస్తూ రాష్ట్ర భద్రతకు అచంచల రక్షణగా నిలుస్తోంది.

**ప్రజల భద్రతే ధ్యేయంగా అహర్నిశలు సేవ**

ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నదే పోలీసు స్వాట్ టీం లక్ష్యం. పగలు రాత్రి తేడా లేకుండా, సెలవులుపండుగలు లెక్కచేయకుండా అహర్నిశలు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల ప్రాణాలు, ఆస్తులకు భద్రత కల్పిస్తున్నారు. తమ కుటుంబాలకు దూరంగా, ప్రాణాలను పణంగా పెట్టి విధి నిర్వహణలో ముందుండే స్వాట్ సిబ్బంది నిజమైన రక్షకులుగా నిలుస్తున్నారు.అనుకోని ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైన వేళ క్షణాల్లో రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ధైర్యమే వారి అసలైన శక్తి. కనిపించకుండా జరిగే ఈ సేవే ప్రజల నమ్మకానికి పునాది, రాష్ట్ర భద్రతకు కవచంగా మారుతోంది. చట్టం చేతులు అందని చీకటి మూలల్లోకి వెళ్లి నేరాన్ని అణిచివేయడమే స్వాట్ టీం ధ్యేయం. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకుండా, క్రమశిక్షణ, ధైర్యం, త్యాగాన్ని ఆయుధాలుగా మలుచుకుని ప్రజల భద్రత కోసం అహర్నిశలు సేవలందిస్తోంది.

పేరు కనిపించకపోయినా, ఫోటోలు ప్రచురితం కాకపోయినాఢ ప్రతి విజయవంతమైన ఆపరేషన్ వెనుక స్వాట్ యోధుల అప్రమత్తత దాగి ఉంటుంది. బందీల విముక్తి నుంచి ఉగ్రవాద నిరోధం వరకూ ప్రతి క్షణం దేశ భద్రతకు కవచంలా నిలుస్తూ, “ప్రజల రక్షణే పరమావధి” అనే సంకల్పంతో ముందుకు సాగుతోంది.ప్రజలు ప్రశాంతంగా నిద్రపోతున్న ప్రతి రాత్రిఢ ఆ నిశ్శబ్దాన్ని కాపాడుతున్న నిరంతర జాగరణే స్వాట్ టీం. కనిపించని వారి సేవే కనిపించే భద్రతగా మారి, పోలీస్ వ్యవస్థకు గర్వకారణంగా నిలుస్తోంది.

## నెయ్యి కల్తీ చేయలేదని ప్రమాణం చేస్తారా

**మొదటి పేజీ తరువాయి** అనుమానాలు వ్యక్తం చేశామని, నేడు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు సంస్థ ఇదే విషయాన్ని స్పష్టం చేసిందన్నారు. ఏ తప్పు చేయలేనప్పుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు పరిగిలేడుతారన్నారు. కనీసం చుక్క పాలు లేకుండా పూర్తిగా రసాయనాలతో నెయ్యి తయారు చేసి లడ్డూల కోసం వినియోగించారని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయటమే అన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా.. అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యితో 20.01 కోట్ల శ్రీవారి లడ్డులు, ఇతర ప్రసాదాలు తయారుచేసి మహా పాపం చేశారన్నారు. పరకామణిలో జరిగింది చిన్న కేసే కదా అని వెనకేసుకొచ్చారని, పట్టు లేకుండా పట్టు వస్త్రాలు ఇచ్చి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాల పైన అనేక దాడులు చేశారని, హిందూ మతం పైన దాడులు పెరిగాయని ఆరోపించారు. ఇప్పటికైనా కల్తీ గాళ్లు తప్పు తెలుసుకొని స్వామివారిని క్షమాపణలు కోరాలన్నారు.

# గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ప్రశాంతత తో పాటు దేహదా ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని వక్తలు కోరారు. దర్శిలోని మాదాసు నారాయణ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ పోటీలు జరిగాయి. ఎంపీ రవికుమార్ జన్మదిన సందర్భంగా పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో 94 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని అజత్, మణి జట్లు గెలుపొందాయి. ద్వితీయ బహుమతిని పొదిలికి చెందిన రహమాన్, రమేష్ జట్టులకు గెలుపొందాయి. హృదయ బహుమతిని తృతీయ బహుమతిని చిలకలూరిపేటకు చెందిన ఖాదర్ మస్తాన్, నవీన్ జట్లు గెలుపొందాయి. నాలుగో బహుమతిని కందుకూరుకు చెందిన శ్రీనాథ్, వికాస్ జట్లు కైవసం చేసుకున్నాయి. 50 సంవత్సరాల పైబడిన వారికి నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ప్రథమ బహుమతిని పొదిలికి చెందిన అజీజ్, నాగేశ్వరరావు జట్లు గెలుచుకున్నాయి. ద్వితీయ బహుమతిని దర్శికి చెందిన శ్రీను, నాగేశ్వరావు జట్లు కైవసం చేసుకున్నాయి. మూడో బహుమతిని దర్శికి చెందిన రవికాంత్, సుబ్బారెడ్డి జట్లు గెలుపొందాయి. నాలుగో బహుమతిని పొదిలికి చెందిన నన్నేసా రవిజట్లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులతో పాటు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.







## సంక్షేమానికి పునాది సర్వే

పామూరు, మేజర్‌న్యూస్: సంక్షేమానికి పునాది సర్వే అని డిప్యూటీ ఎంపీడీవో హజరత్ అలీ అన్నారు.మండలంలోని మార్కొండపురం, రావిగుంటపల్లి, లక్ష్మీ నరసాపురం, మోపాడు గ్రామాలలో కొనసాగుతున్న ఏకీకృత కుటుంబ సర్వేను బుధవారం పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి జరుగుతున్న సర్వే విధానం, డేటా నమోదు, ఆధార్ ఈ కెవైసిపి అమలు తీరును సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పూర్తిగా ఈ సర్వే డేటాపైనే ఆధారపడి ఉన్నందున ఒక్క కుటుంబం, ఒక్క సభ్యుడు కూడా మిస్ కాకుండా నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు అందకపోయే ప్రమాదం ఉందని ప్రజలు సర్వేయర్లకు పూర్తిగా సహకరించాలని పిలుపునిచ్చారు. సర్వేను వేగంగా పూర్తిచేయాలని సూచించారు.

## వెంకట గౌతమిని అభినందించిన జిటిఆర్



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కనిగిరి ఎన్జీవో సంఘం అధ్యక్షులు పిల్లి వెంకట రమణారెడ్డి ఏఎస్ఓ కుమార్తె పిల్లి వెంకట గౌతమి ప్రస్తుతం వెలిగండ్ల మండల తహసిల్దార్ ఆఫీసులో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ మన కూటమి ప్రభుత్వంలో గ్రూప్2లో డిప్యూటీ తహసిల్దార్ ఉద్యోగం సాధించిన హనుమంతునిపాడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జ్ గాయం తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కష్టపడి చదివిన ప్రతి ఒక్కరికి ప్రతిఫలం ఉంటుందని కూటమి ప్రభుత్వం మన అందరి ప్రభుత్వమని తెలియజేశారు.

## ఐసిడిఎస్ ఉత్తమ అధికారులకు ఘనసన్మానం




సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలోని సూపరవైజర్ దేవకృపావరం, డేటా నమోదు ఆపరేటర్ సయ్యద్ రసూల్ ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నందుకు బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనం నందు సీడీపీఓ ఆషాబేగం అధ్వర్యంలో మండల అంగన్వాడీ కార్యకర్తలు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ విధులపట్ల అంకితభావంతో పనిచేసి కష్టపడి ప్రభుత్వ కార్యక్ర మాలను సమర్ధవంతంగా నిర్వహించినపుడు ఉత్తమ అవార్డులు ఇచ్చి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుందని ఉత్తమ అధికారులుగా ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ నందు వెలిగండ్ల ప్రాజెక్టు పరిధిలో సూపరవైజర్, డేటా నమోదు ఆపరేటర్ ఉత్తమ అవార్డులు అందుకోవడం గర్వకారణ మని అన్నారు. కార్యక్రమంలో సన్మానగ్రహీ తలు, సీడీపీఓ ఆషాబేగం, కోఆర్డినేటర్ శ్యా మ్యూల్, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది ఉన్నారు.



## ఎంపిపిఎస్ పాఠశాలలో ఎంఈఓ తనిఖీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారి ఎం.జె. ఇందిరా ప్రసాద్ బుధవారం మండలంలోని పుల్లలచెరువు (ఎస్సీ) ఎంపీపీఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తనిఖీలో భాగంగా పాఠశాల విద్యా ప్రమాణాలను, రికార్డుల నిర్వహణను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం' నాణ్యతను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్న తీరుపై ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులు పక్కాగా ఉన్నాయని,విద్యాబోధన సక్రమంగా సాగుతోందని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. కోటేశ్వరరావు,సిబ్బంది కనకరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ- నారి పథకం - గ్రూపు సభ్యులకు లాభదాయకం



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈ నారీ పథకం డ్వాక్రా గ్రూపు సభ్యులకు లాభదాయకమని వెలుగు ఏపిఎం బొర్రా సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద బుధవారం జమ్ములపాలెం క్లస్టర్ పరిధిలో ఈనారి ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని డ్వాక్రా గ్రూపు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలను స్వయం సమృద్ధిగా మార్చటానికి ఈ నారి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకంలో ఉత్సాహవంతులైన మహిళలకు సాంకేతిక, ఆర్థిక నిర్వహణపై శిక్షణ ఇచ్చి వి వారికి డిజిటల్ పరిజ్ఞానము, రుణాల నిర్వహణలో బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. మండల మహిళా సమాఖ్య కార్యదర్శి తొట్టింపుడి భవాని, కొండేపి క్లస్టర్ ఎల్‌సి, మిడసల మాధ వరావు, జమ్ములపాలెం క్లస్టర్ సిసి కసుకుర్తి శ్రీను, సిసిలు నాటారు. వెంకట్రావు, ద్రాక్షా యణి, కోటేశ్వరమ్మ, కవిత, విఓలు పాల్గొన్నారు.



## మైనార్టీ శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

మార్టూరు, మేజర్‌న్యూస్ : మార్టూరు మండల ముస్లిం ప్రజల కోరిక మేరకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మార్టూరు మండలంలో ఉర్దూ అకాడమీ లైబ్రరీ మరియు కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు కొరకు ఈరోజు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఇచ్చిన లేఖను మైనార్టీ శాఖ మంత్రి ఎం.డి ఫరుక్ ని కలిసి అందజేశారు. మంత్రికి అర్జీ ఇచ్చిన వారిలో అబ్దుల్ రజాక్, రాష్ట్ర మైనార్టీ ఆగ్నేటింగ్ సెక్రటరీ, ఎస్కే ఫారూఖ్, ఎస్కె మహమ్మద్ ఇసాక్, ముళ్ళ మస్తాన్వలి, యాసిన్ తదితరులు ఉన్నారు.

## అజిత్ పవర్ విమాన ప్రమాదంలో మృతి బాధాకరం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవర్ విమాన ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా ఆయన ఈ ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలచి వేసిందని అన్నారు. పరిపాలనాదక్షుడు మృదుస్వభావి మంచి మనిషి పవర్ అని అలాంటి వ్యక్తి మృతి భారతీయ జనతా పార్టీకి మహారాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు. ఆయన మృతికి గిద్దలూరు బిజెపి పార్టీ తరపున తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు ఆయనకు ఆయనతోపాటు ఈ ప్రమాదంలో మృతి చెందిన వారందరి ఆత్మకు శాంతి చేకూరాలని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు కోరుకున్నారు.

## దివ్యాంగుల అధ్యక్షునిగా పిన్ని శివయ్య

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల దివ్యాంగుల అధ్యక్షునిగా పిన్నివారిపాలెం చెందిన పిన్ని శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బుధవారం మండలంలోని పల్లెపాలెంలో ఉన్న తుఫాన్ షెల్టర్ వద్ద 15 పంచాయితీల్లో దివ్యాంగులు 258 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పురిని నాంచార్లు పాత కమిటీ ఆధ్వర్యంలో కొత్త అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ అధ్యక్షులు జిల్లా సమైక్యకు పంపడం జరిగింది. నూతన అధ్యక్షులు పిన్ని శివయ్య పిన్నివారిపాలెం ఉపాధ్యక్షులు విస్సారపు కాంతారావు, గమల్లపాలెం సెక్రెటరీ పురిని కుమారి, కొత్తపట్నం జాయింట్ సెక్రెటరీ నాయుడు బాలకోటయ్య, పల్లెపాలెం కోశాధికారి కట్ట కోటేశ్వరరావు పాదర్తి, జాయింట్ కోశాధికారి మేకపోతుల కృష్ణ, గమల్ల పాలెం కమిటీ సలహాదారి కోడూరు వెంకటేశ్వరమ్మ, మోటుమాల ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మండలంలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ కమిటీ కృషి చేస్తామని తెలియజేశారు.

## చీరాలలో యువకుడి అనుమానస్పద మృతి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని హరి ప్రసాద్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) క్రింద గుర్తు తెలియని సుమారు 20 సంవత్సరాల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. నిత్యం జనావాసాలు ఉండే ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అందిన వివరాల మేరకు, హరి ప్రసాద్ నగర్‌లోని మరకా వైన్స్ దుకాణం సమీపంలో యువకుడి మృతదేహం రైల్వే ట్రాక్ సమీపంలో స్థానికులకు కనిపించింది. మృతుడి తలపై తీవ్ర గాయాలు ఉండగా, బండారాయితో మోదినట్లు ఆనవాళ్లు ఉన్నట్లు స్థానికులు గుర్తించారు..సమాచారం తెలుసుకున్న ఒకటవ పట్టణ ఓన్‌టౌన్ సిఐ సుబ్బారావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. యువకుడు తలపై ఒంటిపై రక్తపు గాయాలు ఉండటం తో మృతుడు ఎవరు,యువకుడిని ఎవరైనా హత్యకు చేశారా? లేక మరేమి జరిగి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## సముద్ర తీరంలో వృద్ధుడి మృతదేహం లభ్యం



చీరాల మేజర్‌న్యూస్: చీరాల సముద్ర తీరంలో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడటంతో మృతి దేహం ఒడ్డుకు కొట్టుకొచ్చిన ఘటన బుధవారం వెలుగుచూసింది. అందిన వివరాల మేరకు రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన గ్రంది గణపతి రావు (70) ఈ నెల 27న ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అనంతరం ఆయన ఆచూకీ తెలియరాలేదు.ఈ క్రమంలో వాడరేవులోని మస్తాన్ రెడ్డి గెస్ట్ హౌస్ సమీపంలోని సముద్ర తీరంలో ఆయన మృతి చెంది పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఈపురుపాలెం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.అయితే మృతి చెందిన వృద్ధుడు గణపతిరావు ఆత్మహత్యకు పాల్పడి నట్లు రూరల్ సిఐ శేషగిరిరావు ప్రజాశక్తికి తెలిపారు.కాగాఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

## ఎంవిఐ, ఎంఈఓను సన్మానించిన మానవతా సభ్యులు

దర్శి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందుకున్న దర్శి మండల విద్యాశాఖ అధికారిని బి.రమాదేవి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.రవికుమార్‌ని దర్శి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ దేవతి వరప్రసాద్, యం.ఈ.ఓ-1 కె.మాలకొండయ్య, కన్వీనర్ ధనిరెడ్డి వెంకటరెడ్డి, అధ్యక్షులు చీదేళ్ల బసవయ్య, ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు, కోశాధికారి చింతా తిరుపతిరెడ్డి, విద్యా డైరెక్టర్ ఎస్.కె.ఖాదర్ మస్తాన్, హెల్త్ డైరెక్టర్ సుశీల, ఎమర్జెన్సీ మెంబర్ రోశారావు, సంస్థ డైరెక్టర్స్ అన్నవరపు వెంకటేశ్వర్లు, నంబూరి వెంకట్రావు, సంస్థ సభ్యులు ఎస్ఎన్ సిహెచ్ సుబ్బారావు, వాకిచర్ల చక్రధార్, షేక్.కబీర్, జి.గురుప్రసాద్, బాలసుబ్రమణ్యం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 31న పెన్షన్ పంపిణీ: కలెక్టర్ వినోద్‌కుమార్



**సూర్యప్రతినిధి, బాపట్ల**

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం లబ్ధిదారులకు ఈనెల 31వ తేదీన నగదు పంపిణీకి అధికారులు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అమలు తీరుపై జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి అవసరమైన నగదును ఈనెల 30వ తేదీన బ్యాంకుల నుంచి డ్రా చేయాలని ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజే నగదు పంపిణీ చేపట్టాలన్నారు. ఉదయం 6:30 గంటలకు పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కావాలని సూచించారు. లబ్ధిదారులు అందుబాటులో లేని పక్షంలోనే మిగిలిన పోయిన వారికి ఫిబ్రవరి రెండో తేదీన నగదు పంపిణీ చేయాలన్నారు. ప్రతి మండలంలో నూరు శాతం పింఛన్ పంపిణీ జరగాలని ఆదేశించారు. వేటపాలెం మండలంలో పింఛన్ పంపిణీ ప్రారంభించడంలో 67 మంది సిబ్బంది జాప్యం చేస్తుంటే పట్టించుకోకపోవడం ఏమిటని నిలదీశారు. పర్యవేక్షణ లోపం కింద సదరు ఎంపీడీవో కి, వేటపాలెం మండలం ఎంపీడీవోకి షోకాస్ నోటీసులు జారీ చేయాలన్నారు. అలాగే నిజాంపట్నం మండలంలో స్వరూప రాణి కేవలం 56 శాతం పింఛన్ పంపిణీ చేయడంపై ఆరా తీశారు. 56 శాతం మించకపోవడం ఏమి టని ప్రశ్నించారు. పింఛన్ పంపిణీలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ ఎంతో చేయూతగా ఉండే పాడి పశువుల విషయంలో సీజన్ కి అనుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గణపవరం పశు వైద్యాధికారి డాక్టర్ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ నక్కల శేషాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం పాడిపంటను ప్రోత్సహించడానికి ప్రవేశపెడుతున్న అనేక పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మొత్తం 55 పశువులకు 70 మేకలకు వైద్యం చేశారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ అక్షర ఆంధ్రపై అవగాహన

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో నేతాజీ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర పై శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఉపాధిహామీ సిబ్బందితో పాటు వాలంటీర్ లు తమ పరిధిలోని అభ్యాసకులకు ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత గురించి బోధించి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని తెలిపారు.ఏపీవో లక్ష్మి దేవి మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది వాలంటీర్ ల సహకారంతో మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ చీరాల డివిజన్ సూపర్వైజర్ మనోరంజన్ బాబు డిప్యూటీ ఎంపీడీవో జ్యోత్స్న ,సురేష్ కంప్యూటర్ ఆపరేటర్ ఉపాధి హామీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కరేదులో 'పొలం పిలుస్తోంది'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామ పరిధిలో వరి, వేరు శనగ పంట పొలాలను వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ వరిలో కాండంతొలుచు, ఆకుముడత పురుగు సస్యరక్షణలో భాగంగా కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు10 కిలోలు వాడాలని సూచించారు. వేరుశనగ పంటకు సంబంధించి పూత దశలో ఉన్నది కాబట్టి ఊడలు దిగి విత్తనం నాణ్యం, నూనె శాతం పెరుగుటకు జిప్సమ్ ఎకరాకు 200 కేజీలు వాడాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కిషోర్, మాసూద్, రైతులు పాల్గొన్నారు.

## టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు




మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలం టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడమే టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క ముఖ్య ఉద్దేశమని సిఏజీ మెంబర్ బి శారద తెలిపారు.మార్టూరులో బుధ వారం నాడు టెలికామినియోగదారు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెలికాం సేవలో వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడమే టెలికాం నియంత్రణ ప్రాధికార సంస్థ ఉద్దేశమని, కేంద్ర ప్రభుత్వం 1997 లో ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా ట్రై మై స్పీడ్ కాల్ యాప్ ద్వారా నెట్వర్క్ ఎంత స్పీడ్ గా ఉందో మనం తెలుసుకోవచ్చని తెలిపారు. మార్టూరు జే.టి ఓ.సురేంద్ర మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ యొక్క సేవలను గురించి వినియోగదారులకు తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఏపీకే ఫైలు వాట్సాప్ ద్వారా వస్తే ఓపెన్ చేయకూడదని తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాయ్ వారు రూపొందించిన మెటీరియల్ అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ మరియు వెలుగు మహిళలు వినియోగదారులు 110 మంది హాజరయ్యారు.

## ఆముదాలపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆముదాల పల్లి పంచాయితీలోని కోసూరివారిపాలెం నుండి చింతరేవు గ్రామానికి ఎం జి ఎన్.ఆర్ ఈజిఎస్ నిధులతో రూ 2 కోట్ల వ్యయంతో బీటీ (తారు) రోడ్డు నిర్మాణానికి మరియు ఆముదాలపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు త్రాగునీటి కొరకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ 42 లక్షల వ్యయంతో పైపులైన్లు మరియు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం అనగాని శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, రేపల్లె నియోజకవర్గ జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు డి .వెంకటేశ్వరరావు (డివిఆర్), నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నరేష్ యాదవ్, కేసర రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజుమరక మునసయ్య, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ కుమార్, ఏఈ శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రవంతి, మండల తెలుగు యువత అధ్యక్షులు పందరబోయిన శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరక నాగరాజు, నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దిండి సముద్రతీరానికి బిటి రోడ్డుకు శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దిండి తీర ప్రాంత గ్రామ ప్రజలకు కొన్ని ఏళ్ల నుండి అతి పెద్ద సమస్య దిండి సముద్ర తీరానికి రోడ్డు నిర్మించాలి. ఆ సమస్య ఇప్పుడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కృషి ఫలితమే ఈరోజు శంకుస్థాపన చేసి నిర్మించుకోబోతున్నామని టిడిపి నేత అనగాని శివప్రసాద్ తెలిపారు. బుధవారం ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో రూ 1 కోటి 80 లక్షల వ్యయంతో దిండి సముద్రతీరానికి బిటి (తారు)రోడు కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మించుకోవడంలో దిండి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. మరియు ఈ రోడ్డు నాణ్యత కలిగిన పరిమాణాలతో, మార్చి నెలలోగా పూర్తిచేయాలని కాంటాక్టను ఆదేశించారు. అలాగే నిజాంపట్నం మహాత్మ జ్యోతిరావు పూలే బిసి రెసిడెన్స్ గురుకుల పాఠశాల విద్యార్థులకు యూనిట్లు పైలట్ బ్లాక్ అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, జనసేన పి ఓ సి మత్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్య క్షులు డి. వెంకటేశ్వరరావు (డివిఆర్), కూచి పూడి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు డి. వెంకటేశ్వరరావు (డివిఆర్), ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, నిజాంపట్నం మండల ఐ-టీడీ పీ అధ్యక్షులు పరిశ నాగ కిషోర్, ఏపీ సి ఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్, మోర్ల రాంప్రసాద్, సర్పంచ్ కట్టా పోలేరమ్మ, నాయకులు పాల్గొన్నారు.



## పిహెచ్‌సి వైద్యశాలకు హోమియో మందులు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని పిహెచ్సీ వైద్యశాలలోని హోమియో వైద్యశాలకు బుధవారం గౌతమ్ బుద్ధ రూరల్ సొసైటీ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో హోమియో మందులను పిహెచ్చి వైద్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి సహకరించిన దాత చుండూరి రామయ్య కు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆరోగ్య సౌకర్యానికి మరియు గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను అభినందనీయమని పలువురు అన్నారు .కార్యక్రమంలో గౌతమ్ బుద్ధ రూరల్ సొసైటీ డెవలప్మెంట్ సభ్యులు పీహెచ్సీ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తహశీల్దార్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహశీల్దార్ శ్రీదేవిని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం తెలుగు యువత,రైతు విభాగం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల తెలుగు యువత అధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, కర్లపాలెం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాజా మెహిద్దీన్ ఖాన్, పాతనందయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల వెంకట శివానాగి రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు బత్తుల వీరాంజనేయులు, నాయకులు శవనం శ్రీనివాస రెడ్డి, షేక్ జానీ భాష, కర్రి బాలాజీ మాస్తాన్ వలి, జానీ భాష, అక్కల వెంకట కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను ఎస్టీయు కర్లపాలెం మండల ఆర్థిక కార్య దర్శి బుర్ర సుబ్బారావు ఆర్థిక సహకారంతో జిల్లా ఎంవి రాజుపాలెం విద్యా ర్థులకు ఉచితంగా కర్లపాలెం ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. విద్యాశాఖాధికారిణి డాక్టర్ ఎన్.విజయశ్రీ ,బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు,స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి. విజయ భాస్కరరెడ్డి , కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శులు వై గుడే రంకయ్య, ఓ. శ్రీనివాసరావు,ఆర్ అప్పారావు, గిరిజ కుమారి, సుభాషిణి, రాఘవేంద్ర, శ్రీనివాసరావు, మాధవరెడ్డి, హారిక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ధర్మేంద్ర కుమార్తె వివాహ వేడుకలలో వైసిపి శ్రేణులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు సలగల ధర్మేంద్ర వివాహ వేడుకలలో వైసీపీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడుకొండలు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు అట్ల నాగేశ్వరరెడ్డి,మండపాటి పరమానంద కుమార్, సర్పంచ్ ఆదాం, సమ్మెటవారిపాలెం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి ,దాసరి బాబురావు ఉపసర్పంచ్ చిరంజీవి ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో పడకేసిన పాలన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల రెవెన్యూ కార్యాలయం పేరుకే పౌర సేవా కేంద్రం.. కానీ పనితీరులో మాత్రం అంత శూన్యంగా మారింది. భూమి ఆదాయం వసూలు, రికార్డుల నిర్వహణ,భూమి ఆన్లైన్,వివాదాల పరిష్కారం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన అధికారులు, పుల్లలచెరువు మండలంలో మాత్రం బాధ్యతారాహిత్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు భూ సమస్యలతో అల్లాడుతుంటే, అధికారులు మాత్రం 'మాకేం పట్టనట్లు' వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల భూములకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ చేయడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు, కార్యాలయాల్లో కూర్చుని కాలయాపన చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వం నుండి ప్రతి నెలా వేల రూపాయల జీతాలు తీసుకుంటున్న అధికారులు, ప్రజలకు సేవ చేయడంలో మాత్రం విఫలమవుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. నెల తిరిగేసరికి జీతం తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ, రైతుల భూమి సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు లేదు?అని స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ నిలిచిపోవడంతో బ్యాంకు రుణాలు,సాగు పెట్టుబడి సాయం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భూముల మ్యుటేషన్లు, డిజిటల్ సంతకాల ప్రక్రియ నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం.సర్వర్ సమస్యలంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని రైతుల ఆగ్రహం చెందుతున్నారు. తండ్రి నుంచి కొడుకుకు,భర్త చనిపోతే భార్యకు వారసత్వంగా సంక్రమించాల్సిన భూముల మ్యుటేషన్ (పేరు మార్పిడి) ప్రక్రియ రెవెన్యూ కార్యాలయాల్లో ఎక్కడి కక్కడ నిలిచిపోయింది.

**అడ్డంకిగా మారిన 'అసైన్‌మెంట్' ముద్ర.**

తరాల నుంచి సాగులో ఉన్న భూములను సైతం రెవెన్యూ రికార్డులలో కొన్ని పట్ట భూములు, అనువంశకం భూములు మరికొన్ని 'అసైన్‌మెంట్ భూములు'గా ఉన్న వాటిని ఆన్లైన్ చేయకుండా, రిజిస్ట్రేషన్ భూములైతేనే ఆన్లైన్ లేకపోతే లేదు అని ఆన్‌లైన్ ప్రక్రియను నిలిపివేస్తున్నారు. ప్రభుత్వం అసైన్మెంట్ భూముల బదలాయింపుపై ఆంక్షలు విధించిందనే సాకుతో, అసలైన వారసులకు సైతం హక్కులు కల్పించడంలో జాప్యం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించాల్సిన యంత్రాంగం,ఏదో ఒక కొర్రీ పెట్టి దరఖాస్తులను తిరస్కరిస్తుండటంతో రైతులు కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఇప్పటికైనా ఆన్లైన్ కోసం ఎన్నో నెలల నుంచి ఎదురు చూస్తున్న రైతుల సమస్యలను క్షేత్ర స్థాయిలో అధికారులు పరిశీలించి పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



## బాలికల వసతిగృహం పనితీరు పట్ల సంతృప్తి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎస్సీ బాలికల సమీకృత వసతి గృహాం నిర్వహణ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఎంపీడీవో శ్రీకృష్ణ తెలిపారు. బుధవారం రాత్రి సమీకృత వసతి గృహాన్ని సందర్శించారు. మొదట రికార్డులు పరిశీలించి తదుపరి మెనూ పాటిస్తున్నారా లేదా ఆరా తీశారు. డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాలకృష్ణమూర్తి పంచాయితీ అభివృద్ధి అధికారి సంపత్ కుమార్ సందర్శించి పిల్లల భోజన వసతులను హాస్టల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించడం జరిగింది.

# ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు హర్షణీయం





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కూటమిప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత త్రిపురాంతకం మండలంలోని ఎర్రగొండపాలెం రహదారి నిర్మాణాన్ని చేపట్టడం వల్ల మండల ప్రజలు హర్షవర్తం చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండ పాలెంకు నూజివీడు, విజయవాడ, మంగళగిరి, గుంటూరు, తెనాలి రేపల్లి లాంటి ఇతర జిల్లాల నుండి నిత్యం ఎక్స్ప్రెస్ బస్సులు ప్రభుత్వ నడుపుతుంది అందులో భాగంగానే పల్నాడు జిల్లా వినుకొండ నుండి ఓ నాలుగు పల్లె వెలుగు బస్సుసర్వీసులు నిత్యం తిరుగుతుంటాయి ఈ రహదారిలో వెళ్లాలంటే వాహన చోటుకులు బస్ సర్వీసు వారు ఎంతో ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితిని చూసి ఇటీవలత్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం వరకు రహదారి నిర్మాణాన్ని అధికారంలో ఉన్న ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు. మరోవైపు ప్రతిపక్ష పార్టీకి చెందిన తాటిపర్తి చంద్రశేఖర్ ఈ రహదారి నిర్మాణాన్ని సత్వరమే పనులు చేపట్టే విధంగా ఇరువురు అధికారులతో మాట్లాడటంతో నిర్మాణం పనులు చేపట్టారు. ముఖ్యంగా జిల్లాలోని సుప్రసిద్ధమైన ఏకైక శివాలయం శ్రీ మత్ బాలా త్రిపుర సుందరి దేవి శ్రీ త్రిపురాంబా సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవం మూడు రోజులపాటు వైభవపేతంగా జరుగుతుంది ఇతరరాష్ట్రాల్లో నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి త్రిపురాంతకేశ్వర స్వామి వారి సన్నిధిలో మూడు రోజులపాటు జాగరణ చేసి పూజలు నిర్వహించి దర్శించుకుంటారు ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని సామాజిక వర్గాలకు అన్నదాన సత్రాలు ఉన్నాయి దీంతో ఇక్కడికి రాకపోకలు వాహనాలు అధికంగా వస్తుంటాయి దీంతో అధికార పార్టీ ప్రతినిధి నియోజకవర్గ సభ్యులు ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు తగిన విధంగా ఈ రహదారిని నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టడం వల్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మెప్మా ఆర్పీల నిరసన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మున్సిపల్ మెప్మో కార్యాలయం దగ్గర నిరసన తెలిపిన మెప్మో ఆర్పిలు గత నాలుగు నెలల నుంచి పెండింగ్లో ఉన్న గౌరవేత్తనాలు చెల్లించాలని, ప్రతినెల మొదటి వారంలో ఆర్పీలకు వారి అకౌంట్లో గౌరవేతనం జమ చేయాలని గిద్దలూరు మున్సిపల్ మెప్మో కార్యాలయం దగ్గర నిరసన తెలియజేసి సీఎంఎం ప్రసాద్ రావుకి మెప్మా ఆర్పిలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మో ఆర్పి యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పి.సాయి లక్ష్మి, డి.రూతమ్మ మాట్లాడుతూ ఆర్పీలకు గత నాలుగు నెలల నుండి రావాల్సిన గౌరవ వేతనం రాకపోవడంతో ఆర్పీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆర్పీలకు రావాల్సిన నాలుగు నెలల గౌరవ వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 10వ తేదీ లోపల ఆర్పిలకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించకపోతే 12వ తేదీ నుంచి ఆర్పిలందరూ సమ్మె చేస్తారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్పీ సంఘం నాయకులు వై.రాధాదేవి, విమలమ్మ, కరీమునిషా, ఎస్కే గౌసియా, భూలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సెమినార్‌లో పేపర్ ప్రెజెంటేషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డైట్, మైనంపాడుకు చెందిన సీనియర్ లెక్చరర్ ఇన్ఎన్విరాన్మెంటల్ సైన్స్ బైన బోయిన తిరుపతయ్య పరిశోధనా పత్రం జాతీయ స్థాయి సెమినార్‌కు ఎంపికైంది. నంద్యాల జిల్లా, శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఐసిఎస్ఎస్ఆర్ న్యూఢిల్లీ ప్రాయోజకత్వంతో ఈ నెల 29, 30 జనవరి 2026 తేదీలలో నిర్వహించనున్న Empowering Rural India: Role of MSMEs to Promote Entrepreneurship in the Digital Eraμμ అనే రెండు రోజుల జాతీయ సెమినార్‌కు ఆయన పేపర్‌ను కమిటీ ఆమోదించి ంది. Digital Payments and Financial Inclusion in Rural India అనే అంశంపై సమర్పించిన పేపర్‌ను జాతీయ సెమినార్ కమిటీ పరిశీలించి, పేపర్ ప్రెజెంటేషన్‌కు అధికారిక ఆహ్వానం పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బైన బోయిన తిరుపతయ్య పేపర్ జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, డైట్ కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సమావేశం వంటి సమకాలీన అంశాలపై చేసిన పరిశోధన ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ విజయం సంస్థకు గౌరవం తీసుకువచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని అకాడమిక్ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## పేస్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగానికి చెందిన ఎం.రాజకుమార్, "5జీ వైర్‌లెస్ కమ్యూనికేషన్ కోసం మెటామేటీరియల్ మైమో యాంటెనా రూపకల్పన, అభివృద్ధి" అనే అంశంపై పరిశోధన నిర్వహించినందుకు గాను చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ డాక్టరేట్ పొందిన ఎం.రాజకుమార్‌ని హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, అకాడమిక్స్ డీన్ డాక్టర్ సి.వి.సుబ్బారావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ అప్పారావు, ఇతర అధ్యాపకులు కూడా ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు.బుధవారం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాల్యంలో వివాహాలు జరిగితే బాలికలకు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్యవివాహాలు జరగడానికి కారణాలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కిశోరీ బాలికలకు యుక్త వయసు వరకు వివాహం జరపరాదన్నారు. బాల్య వివాహ రహిత ప్రచార కార్యక్రమాలను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన మానసిక ఎదుగుదల ఉండదన్నారు. యుక్త భారత్ కార్యక్రమం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమన్నారు.బాలికలకు విద్యా ఉపాధి ఆరోగ్య తదితర విషయాల్లో ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో సూపర్వైజర్ అమృతవాణి, అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## ఉచితంగా ఎకరాకు 66 వేలు ఆర్థిక సాయం

### పశువర్ధక శాఖ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పశు పోషకులు తమ పొలంలో పశువులు మేత పెంచుకొనుటకు ప్రభుత్వం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఎకరాకు 66 వేల రూపాయలను ఉచితంగా ఇవ్వనున్నట్లు రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్ పేర్కొన్నారు. సంతనూతలపాడు. మండలంలోని పి.తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం జరిగిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులకు ఎస్ఎస్-ఎస్ సెమెన్‌ను 150 రూపాయలకే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారులు సకాలంలో తమ జీవాలకు టీకాలు వేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జిల్లా జెడి డాక్టరు వెంకటేశ్వరరావు, ఒంగోలు డివిజన్ డిడి డాక్టర్ జయచంద్ర సంతనూతలపాడు పశు వైద్యాధికారిణి డాక్టర్ కే.అనూరాధ, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేమూరు నుంచి గ్రూప్-2లో ఇద్దరు ఎంపిక





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ టు ఫలితాల ద్వారా బాపట్ల జిల్లా వేమూరు మండలం వేమూరు, వరాహపురం గ్రామాలకు చెందిన యువతి, యువకునికి గ్రూప్ 2 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. వీరిలో వేమూరు గ్రామానికి చెందిన కోగంటి తిరుమల లక్ష్మి సాయి ప్రసన్న, వరాహపురం గ్రామానికి చెందిన కట్ట బాల వికాస్ లు ఎంపికయ్యారు. వేమూరు గ్రామానికి చెందిన రైతు కోగంటి లవ కుమార్ కుమార్తె తిరుమల లక్ష్మీ సాయి ప్రసన్న 2024లో గ్రూప్ 2 నోటిఫికేషన్ హాజరై సెలెక్ట్ కావడంతో జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్లో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్లో ఏఎస్ఓగా అర్హత సాధించింది. వేమూరులో ప్రాథమిక విద్యను కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్లో అభ్యసించి అనంతరం టెన్త్ వరకు వరంగల్ లో ఇంటర్ విజయవాడ నారాయణ కళాశాలలో చదివింది.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఆధ్యాత్మికవేత్త పాలకుర్తి సీతారామయ్య చిరస్మరణీయులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పాలకుర్తి సీతారామయ్య చిరస్మరణీయులని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. బుధవారం వాసవి దేవాలయంలో సీతారామయ్య 32వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె మానేపల్లి లక్ష్మీ సరోజిని ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన సాయిబాబా మాట్లాడుతూ ఆడిటర్ స్వర్గీయ మానెపల్లి నరసింహారావు మామగారైన పాలకుర్తి సీతారామయ్య వర్ధంతిని పురస్కరించుకొని



80 మంది పేదలకు అన్నదానం, సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు పరీక్ష మెటీరియల్, పౌష్టికాహారాన్ని అందించినట్లు సాయిబాబా పేర్కొన్నారు. సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, మద్దుల నారాయణ మాజేటి వెంకటేశ్వరరావు, పాలకుర్తి శివప్రసాద్ తదితరుల ప్రసంగంలో సీతారామయ్య మరియు నరసింహారావులు దేవస్థానం కు చేసిన సహకారం గ్రామంలో జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్న వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శివప్రసాద్ చుండూరు మోహన్ రావు, మానేపల్లి మహాబలేశ్వరరావు, సంధ్యారాణి, పాలకుర్తి నిర్మల మాజేటి వెంకటేశ్వరరావు, ఆలపాటి ఉపేంద్ర, చందలూరు రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అనగాని శివప్రసాద్‌కు ఘన సత్కారం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని దిండి పంచాయతీ పరిశావారిపాలెం సముద్ర బీచ్‌కు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా రూ. 1.80 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ను నిజాంపట్నం మండల ఐ–టీడీపీ అధ్యక్షుడు పరిశా నాగ కిషోర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పరిశా ఇందిరమ్మ, నాగ వనజా, దిండి మాజీ ఉప సర్పంచ్ కాసుల నాగేశ్వరరావు, దిండి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కలసి సాయి బాబా చిత్ర పటాన్ని అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, జనసేన నియోజకవర్గ పీఓసీ మత్తి భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు (డీవీఆర్), టీడీపీ నాయకులు కేసన రామకృష్ణ, నిజాంపట్నం–కూచినపూడి సొసైటీల అధ్యక్షులు నరేష్ యాదవ్, దాసరి వెంకటేశ్వరరావు (డీవీఆర్) తదితరులున్నారు.



## అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నిబద్ధతతో, అంకిత భావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి అధికారుల ఆశీస్సులు అందుతాయని మండల పరిషత్ అధ్యక్షురాలు, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి లు అన్నారు. భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పురం వెంకటేష్ మరియు ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రవికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలందించిన నేపథ్యంలో ఇది ఇరువురు అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీరి రువురికి ఎంపీపీ డివి లలిత కుమారి, ఎంపీడీవో ఎస్. వెంకటరమణ, జడ్పిటిసి టి ఉదయభాస్కరీ ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సిహెచ్ జలజ, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ మరియు మండల పరిషత్, మండల సమైక్య కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.




## న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల న్యాయ సేవ సాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, డ్రగ్స్ చట్టాలపైఅవగాహన సదస్సు స్టువర్టుపురం సచివాలయం ఆవరణలో బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు నుండి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు ఆంజనేయులు, కిరణ్ కుమార్ ౹ాఎ పఠాన్ మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సచివాలయం సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది. సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ గ్రామాలలో బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం దానిని ప్రోత్సహించిన వారిని కూడా చట్ట ప్రకారం నేరస్తులు అవుతారు. డ్రగ్స్ వాడడం వల్ల మన ఆరోగ్యం చెడిపోతుందని మన మీదే ఆధారపడిన మన కుటుంబ సభ్యులు అనాధలుగా మారే అవకాశం ఉందని డ్రగ్స్ అమ్మిన కొన్న చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సేవే మార్గం అంటున్న రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు వేజెండ్ల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ స్థలం నందు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో బుధవారం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవ చేయటంలో ఎప్పుడు ముందుంటుందని దానిలో భాగంగానే కలెక్టరేట్ ప్రాంగణంలో వాహనాలు పార్కింగ్ స్థలం నందు ప్రభుత్వ అధికారుల కారు డ్రైవర్లు కూర్చునేదానికి బల్లలు కావాలి అని మా రోటరీ దృష్టికి మిత్రులు కారు డ్రైవర్ పవన్ సాయి తీసుకురావడం, వెంటనే స్పందించిన రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు బల్లలను తన సొంత ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని వారు సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి విపత్తులు వచ్చిన సేవ చేయడానికి మా రోటరీ క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ రోటరీ సభ్యులు ఇ.హరిబాబు, బూర్లె రామ సుబ్బారావు, డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి, డాక్టర్ వీర రాఘవయ్య, ఎస్ రమేష్ బాబు, జెవి కృష్ణారావు, జిట్టా శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, టి మల్లికార్జునరావు తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి నైపుణ్య అవకాశాలపై అవగాహన




బాపట్ల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు బుధవారం పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సదస్సుకు డి బి ఆర్ సి ఏరియా కోఆర్డినేటర్ యన్ శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్ ఈ హారిక హాజరయ్యారు ఆమె మాట్లాడుతూ మారుతున్న సమాజంలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగాలకు తగిన విధంగా తమని మార్చుకున్న వారికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ స్థాయిలలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ఎం బుల్లయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు నియోజకవర్గం స్థాయిలో స్కిల్ హబ్ లు ప్రభుత్వం ఏర్పరచిందని వాటిలో వివిధ శిక్షణలు ఇప్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులు నైపుణ్యం పోర్టల్ లో తమ వివరాలను నమోదు చేసుకొని ఉద్యోగాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలిపారు. తమ అలవాట్లలో మార్పులు చేసుకొని చదవడం నేర్చుకోవడానికి ఎక్కువ సమయాన్ని కేటాయించాలని కోరారు. నిన్న ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో ఉద్యోగం సాధించిన రాజీవ్ గాంధీ కాలనీ సెకండ్ సచివాలయం అడ్మిన్ ఎం సామ్యూల్ రాజు ను డి బి ఆర్ సి సిబ్బంది, అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్ వివిధ ప్రాంతాల నుంచి యువకులు పాల్గొన్నారు.

## చెత్తను తరలించే రిక్షాలు పంపిణీ



నగరం, మేజర్ న్యూస్: స్థానిక మండల పరిధిలోని 27 గ్రామ పంచాయితీలకు చెత్తను తరలించే రిక్షాలను మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించేందుకు 34 చెత్తను తరలించే రిక్షాలను, నగరం గ్రామ పంచాయితీకి ఈ–ఆటో ఒకటి, పెదపల్లి గ్రామానికి అదనంగా మరో రిక్షాను అందజేశారు. బుధవారం మండల కేంద్రమైన నగరం ఎంపీడిఓ కార్యాలయం వద్ద ఆయన చెత్త సేకరించే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, రేపల్లె నియోజక వర్గ జనసేన పిఓసీ మత్తి భాస్కరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం మురహరి, పివి చింతారావు, మైలా నరేష్, గుడారంకయ్య, క్లాప్ మిత్రలు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంపింగ్ స్కీం కాలువను పరిశీలించిన కావూరి రమణారెడ్డి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం తోటవారి పాలెం పంపింగ్ స్కీం ఒకటో బ్రాంచ్ వద్ద కాలువ తలుపుల సమీపంలో ఉన్న భారీ వృక్షం వేర్ల వల్ల పగుళ్లు ఏర్పడి కాలువ దెబ్బతిన్న పరిస్థితిని చీరాల వైఎస్ఆర్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. కాలువ పూర్తిగా పాడయ్యే ప్రమాదం ఉన్నందున, అధికారులు వెంటనే కాలువ కట్టలపై ఉన్న చెట్లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గండూరి వెంకట్రావు మరియు రైతులు పాల్గొన్నారు.



## వస్తుమార్పిడి ద్వారా అవసరమైన వస్తువులు పంపిణీ

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పొడిచెత్తను వేరుచేసి వస్తుమార్పిడి ద్వారా వారికి అవసరమైన పెన్నులు, పెన్సిళ్ళు, టూత్‌పేస్ట్, బ్రష్‌లతో పాటు అవసరమైన వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురావు వై. రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి వై. రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువుల షెడ్లు ప్రారంభం

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మీసాల వారిపాలెంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం నిధులతో నిర్మించిన 6 పశువుల షెడ్లను పశు సంవర్థకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎ. రమణమ్మ ప్రారంభించారు. ఒక్కొక్క పశువుల షెడ్డుకు రూ. 2 లక్షలు వ్యయంతో నిర్మాణం చేశామని ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల వెంకటసుబ్బయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశుసంపద ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి పునాది



పామూరు, మేజర్‌న్యూస్: పశుసంపద ఆరోగ్యమే గ్రామ అభివృద్ధికి పునాది అని టీడీపీ అయ్యవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమంలో భాగంగా కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి పశుపాలకుడికి ప్రభుత్వ వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ముందుండి మార్నేని రామకృష్ణ నిర్వహించారు. శిబిరంలో వెటర్నరీ అసిస్టెంట్లు శ్రీవల్లి, సిద్ధయ్య పాల్గొని ఆరోగ్య శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధుల చికిత్స, పశు వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్లు మహేంద్ర, విజయదుర్గ, మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, బాసు శ్రీనివాసులరెడ్డి, చీమలదిన్నె రవీంద్రబాబు, బోడా ఆంజనేయులు, జింక మధు, చింతలపూడి వేణు గోపాల్, బండారు రాజా, మన్నం సాయి, బాసు రాంమోహన్, దూపాటి నాగమల్లేశ్వరరావు, చీమలదిన్నె సుమంత్, బోడా లక్ష్మయ్య, జాజుల మధన్, జాజుల వంశి, జడ చిట్టిబాబు, జడ ఇస్రాయిల్, రాచపూడి యాకోబు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వనజ చంద్ర విద్యార్థులు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చదువుతోపాటు విద్యార్థుల తెలివితేటలను పదునెక్కించే ఆట చెస్ అని సీడ్ బర్డ్ డైరెక్టర్ శ్రీమతి కొడాలి జ్యోత్స్న అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో ఈ నెల 25 వ తేదీన లయన్స్ క్లబ్, పొన్నూరు చెస్ అకాడమీ సంయుక్త నిర్వహణలో జరిగిన చెస్ పోటీల మండలంలోని గొడవల్లి గ్రామంలో వనిజ చంద్ర పాఠశాల కు చెందిన విద్యార్థులు విజేతలగా నిలిచారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల మేనేజ్మెంట్ అభినంద సభను ఏర్పాటు చేశారు. ఈ అభినంద సభకు ముఖ్యఅతిథిగా కొడాలి జ్యోత్స్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక వికాస అలిగిన క్రీడకు ప్రత్యేక కోచ్ ద్వారా శిక్షణ ఇప్పించడం ఎంతైనా అభినందనీయమని ఆమె అన్నారు. పాఠశాల విద్యార్థులు డి. మోక్షిత ఓపెన్ కేటగిరి లో నాలుగవ స్థానాన్ని, అండర్ 15 విభాగంలో షేక్ ఉస్మాన్ విజయం సాధించడం అభినందించదగ్గ విషయమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, బాజీ భాషా, చెస్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొలగానివారిపాలెం గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులు రూ.2 కోట్ల వ్యయంతో తారురోడ్డు నిర్మాణానికి మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ భూమిపూజ గావించారు. బుధవారం కొలగానివారిపాలెంలో పమిడిమర్రు నుంచి ధూళిపూడి అడ్డరోడ్డు వరకు నిర్మించతలపెట్టిన బిటి రోడ్డుకు ఆయన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమా శ్రీనివాస రావు, ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిఇఇ సాంబశివరావు, సహాయ ఇంజనీరు శేఖర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస రావు, జనసేన రేపల్లె నియోజక వర్గ పిఓసి మత్తి భాస్కరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మేకా శివ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి డి. సోనియా, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు నీలిమకు ఘన సత్కారం




వేటపాలెం, మేజర్‌న్యూస్ : ఇటీవల నిర్వహించిన దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ అవార్డు సాధించిన వేటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు భత్తుల నీలిమను పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, వేటపాలెం వంటి వెనుకబడిన ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తిస్తూ విద్యార్థులను సాంకేతిక విద్య వైపు ప్రోత్సహిస్తున్న నీలిమ గారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రకృతి వనరులను ఆధారంగా చేసుకుని సుస్థిరాభివృద్ధి అంశంపై రూపొందించిన ప్రాజెక్టుతో దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని ఉత్తమ అవార్డు సాధించడం గర్వకారణమన్నారు. పునరుత్పాదక విద్యుత్తు, సోలార్ ప్యానెల్స్ వినియోగం వంటి ఆధునిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వారిని సైన్స్ ఫెయిర్లకు తీసుకెళ్లి ప్రాజెక్టులు నిర్వహింపజేయడం ద్వారా వారి విద్యాభివృద్ధి, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బట్ట మోహన్ రావు, సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, శరత్ బాబు, శేఖర్ బాబు, ఫౌండర్ మెంబర్ ప్రత్తి అనంత లక్ష్మీ, సత్యవాణి తదితర సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాల్, సరళ, గీతమణి హాజరయ్యారు.



## పలు వార్డులలో కమిషనర్ పర్యటన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పట్టణాభివృద్ధి ప్రజా మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ బుధవారం విస్తృతంగా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో పట్టణంలోని త్రాగునీటి సరఫరా వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నీటి కొరత తలెత్తకుండా రోజువారీగా ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కొనసాగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలకు అందాల్సిన సేవల్లో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టంగా తెలిపారు.తదుపరి సూర్యలంక రోడ్డులోని చెత్త లోడింగ్ పాయింట్‌ను కమిషనర్ సందర్శించి, అక్కడి పారిశుధ్య నిర్వహణ, చెత్త తరలింపు విధానం, చెత్త సేకరణ, తరలింపు పనులు వేగవంతంగా నిర్వహించాలని, పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్.అర్.కృష్ణ రెడ్డి పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## గానుగపెంట, రాగసముద్రంలో 'పొలం పిలుస్తుంది'




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గానుగపెంట, రాగసముద్రం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏడిఏ మార్కాపురం శ్రీ బాలాజీ నాయక్ నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏపీ ఎఫ్ఆర్ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నందు ప్రతి ఒక్క రైతు యూనిక్ ఐడి నెంబర్ కోసం రైతుసేవకేంద్రంసిబ్బందినిసంప్రదించి నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. యూనిక్ ఐడి నెంబర్ లేని ఎడల కేంద్ర ప్రభుత్వం వారు అందజేసే పథకాలకు అర్హత కోల్పోతారని వారికి తెలిపారు. పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఏపీ ఎఫ్ఆర్‌లో నమోదు చేయించుకొని యూనిక్ ఐడినెంబర్ పొందాలని తెలియజేశారు. కంది పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూపాయలు 8000 ఇస్తున్నందున రైతులు వారు సాగుచేసిన కంది పంటను రైతు సేవా కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. రబి పంటలు ఫిబ్రవరి 20 లోపు రైతులందరూ ఈక్రాప్ నమోదు చేయించుకోవాలనిఆయనతెలిపారు. ఈ క్రాప్ నమోదు చేసే రైతు సేవ కేంద్రం సిబ్బందికి రైతులు తప్పనిసరిగా సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, విహెచ్ఎ సాయిరాం, రైతులు పాల్గొన్నారు.





## మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

నగరం, మేజర్‌న్యూస్: రైతులకు ఎప్పటికప్పుడు తాజా వ్యవసాయ సూచనలు, వాతావరణం, చీడపీడలు, ధరలపై సమాచారం అందించేందుకు ప్రభుత్వం మొబైల్ అప్లికేషన్ ఎపిఎఐఎంఎస్ 2.0 తీసుకువచ్చిందని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంటను ఈ-పంటలో నమోదు చేసుకోవాలని, పొలంలో పంట వేయకపోయినా వేయలేదని నమోదు చేయాలన్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగిన ప్రతి రైతు ఈ అప్లికేషన్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసికొని వ్యవసాయ, అనుబంధ శాఖలను సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్‌పీడీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి, విఏఏ, రైతులు పాల్గొన్నారు.



## ఈనారి శిక్షణ కార్యక్రమం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండల వెలుగు కార్యాలయం నందు మండలం లోని బుధవారం ఈనారి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. .జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె . రవకుమార్ గారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో స్వయం సహాయక సంఘాలు ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మరియు మహిళల యొక్క జీవనోపాదుల కల్పన ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించాల్సిన ఈ నారి ల మీద ఉన్నది. ప్రతి 10 సంఘాలకు ఈ నారి పని చేయాలని అన్నారు .అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాల పై మహిళలకు అవగాహన కల్పించుటకు ఈనారి వ్యవస్థ సక్రమంగా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, శ్రీనివాస మూర్తి నరసింహారావు అకౌంటెంట్ బి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.



## సత్యనారాయణ సేవలు మరవలేనివి: రావి నాగేశ్వరి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు నల్లమోతు రామానుజమ్మ అండ్ వెంకట సుబ్బారావు బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి గత 35 సంవత్సరాలుగా మేడూరి సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివని పాఠశాల ప్రధానోపాధ్యాయిని రావి నాగేశ్వరి అభినందనలు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మేడూరి సత్యనారాయణ సత్కార సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరి మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్, గ్రంథాలు, ప్రయోగ పరికరాలను సేకరించడంలో, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో మేడూరి చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలుగు ఉపాధ్యాయిని కె.పుష్పావతి మాట్లాడుతూ సత్యనారాయణ మాష్టరు గారి సాహిత్య కృషి అభినందనీయమనీ, మన పాఠశాల చరిత్ర రచన చేసి, ప్రచురించడంలో ఆయన చూపిన చొరవ అత్యంత ప్రశంసనీయమన్నారు. సోషల్ ఉపాధ్యాయిని కె.జె.ఆర్. కుమారి సత్యనారాయణ క్రమశిక్షణను అందరూ అలవంచుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి కి మాష్టరు సేవలు అభినందనీయమన్నారు. జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ మేడూరి సత్యనారాయణ 60 గ్రంథాలను రచించి, ప్రచురించి మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు. దశరథ రామయ్య మేడూరి మిత భాషి అని కొనియాడారు. అనంతరం పాఠశాల పక్షాన మేడూరి సత్య నారాయణను సత్కరించారు. కార్యక్రమంలో ప్రమీల రాణి, టి. వెంకటేశ్వర్లు, రజనీదేవి, అరుణ కుమారి, ఫర్జానా, షర్మిల, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## వీర్ పరివార్ సహాయత యోజన పథకంపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూప శ్రీ నేతృత్వంలో బుధవారం కనిగిరి పట్టణంలోని కాస్మో పొలిటిన్ క్లబ్ నందు మాజీ సైనిక ఉద్యోగులకు వీర్ పరివార్ సహాయత యోజన పథకంపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జాతీయ న్యాయసేవల అథారిటీ 'వీర్ పరివార్ సహాయత యోజన 2025' అనే పథకాన్ని ప్రారంభించిందని ఇది రక్షణ సిబ్బంది, మాజీ సైనికలు వారి కుటుంబాలకు న్యాయ సహాయాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించబడిందని అన్నారు.మాజీ సైనికులకు న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న ఉచిత సేవాలు గురించి వివరించారు. న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ కుటుంబ ఆస్తి, భూమి వివాదాలు లేదా గృహ సమస్యలకు సంబంధించిన చట్టపరమైన విషయాలలో కోర్టుకు హాజరు కావడం లేదా అనుసరించడం తరచుగా కష్టంగా భావించే మారుమూల ప్రాంతాలలో నియమించబడిన సిబ్బందికి ఈ పథకం ప్రత్యేకంగా వర్తిస్తుందని అన్నారు. టోల్‌ఫ్రీనెంబర్ 15100,ఉచిత ఆన్‌లైన్ న్యాయ సేవలపై అవగాహన కలిగించారు. పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు,మాజీ సైనికులు, న్యాయసేవాధికారసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సస్య రక్షణ పద్ధతులపై రైతుల అవగాహన పెంపొందించుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి వ్యవసాయ పరిశోధనా స్థానంలో శిక్షణ, సందర్శన కార్యక్రమం. వ్యవసాయ పరిశోధన స్థానంలో జనవరి మాసానికి గాను శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. సంధ్యారాణి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం కంది కోత దశలో ఉందని కొన్ని చోట్ల వరి నారు మళ్లు వేస్తున్నారని తెలిపి, ఈ పంటలలో తగు సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే నాణ్యమైన దిగుబడును పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత పంటల్లో సస్యరక్షణ, పోషక యాజమాన్యాలపై శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పొందాలని, సస్యరక్షణ పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారుల కు తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ రవీంద్రబాబు, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్న మంజుల, వ్యవసాయ పరిశోధన స్థానం రీసెర్చ్ అసోసియేట్ హరిత, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## గోగినేనివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'



కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోగినేనివారిపాలెం, మిట్టపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యాక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయధికారి మాల్యాద్రి మాట్లాడుతూ పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు తమ గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేయించుకోవలిసిందిగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయు ప్రతి ఒక్క పథకానికి రైతు గుర్తింపు సంఖ్య ప్రామాణికం అని ఆయన తెలియచేశారు. అదే విధానంగా రబీ సీజన్‌లో సాగు చేసిన వివిధ రకాల పంటలకి సంబంధించి సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎఇఓ పి.కుమార్, విఎఎ పద్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెంలో పశు వైద్య శిబిరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించినట్టు పశు వైద్య అధికారి జై.శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో గొర్రెలకు మేకలకు మరియు దూడలకు నట్టల నివారణ మందులు తాగించి గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించినట్టు ఆమె తెలిపారు.

# విద్యార్థులు ఉన్నతస్థాయిలో రాణించాలి: ఎంఇఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి, పలువురు అన్నారు. మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అదేవిధంగా పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత మంచి మార్కులతో సాధించాలని, విద్యార్థులు ప్రతిఒక్కరు మంచి ప్రతిభ కనబరచి ఉన్నతస్థాయిలో రాణించడానికి కృషిచేసి మంచిపేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని తెలిపి పదవతరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి,



ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్, నాయకులు ముప్పాళ్ల వసంతరాజు(సర్పంచ్), హస్తి వీరాంజనేయులు, మోరం మొరార్జీ, జి.శ్రీనివాసరాజు, పసుపులేటి గురుకృష్ణ, వై.ప్రభాకర్, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినులను అభినందించిన హెచ్‌ఎం విజయలక్ష్మి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 26న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంచర్లవారిపల్లెలో శ్రీనివాస రామానుజన్-1729 నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీలలో పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు నియోజకవర్గ స్థాయిలో మండలస్థాయిలో గెలుపొందారు. వనమా రుచితశ్రీ నియోజకవర్గ స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచి నగదు బహుమతి రూ.11వేలు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానాలలో డి.లోహిత, షేక్ సబియాజులహ నిలిచి నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినిలు నియోజకవర్గ, మండల స్థాయిలో జరిగిన టాలెంట్ పరీక్షల్లో రాణించడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ పద్మజ, లక్ష్మి, రషీదా, సాయిలక్ష్మి, గౌతమి, రమణయ్య, శ్రీనివాసులు, గోపి, ఏవి నారాయణ, సుబ్బారెడ్డి, ఆదిలక్ష్మి, పద్మలత, నాగమణి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు విద్యార్థినిలను అభినందించారు.

## గ్రామస్థాయి నుంచే పార్టీ పటిష్టతకు 'అన్నా' అడుగులు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం, వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా బుధవారం మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని పడమటిపల్లి గ్రామం నందు బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా పడమటిపల్లి గ్రామం నందు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన భైరవకోన మాజీచైర్మన్ గుంటిమడుగు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును భైరవకోన ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ గుంటిమడుగు వెంకటరామరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి పూలమొక్క అందజేసి అనంతరం ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన నందు మహాశివరాత్రి పర్వదినాన అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసమేతంగా భైరవకోన సందర్శించాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజును వెంకటరామరాజు కోరారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి పీరయ్య, ఆర్.రాజేంద్ర ఉన్నారు.



## తూమాడులో ఎన్టీఆర్ గృహాల పరిశీలన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూమాడు గ్రామంలో ఎన్టీఆర్ గృహాలను హౌసింగ్ కోటేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఈ గ్రామంలో ఎన్ని గృహాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఏఏ స్థాయిలో ఉన్నాయి కొత్త గృహాల కోసం ఎన్ని దరఖాస్తు ఈ గ్రామం నుంచి వచ్చాయి. ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్‌ను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం ఇల్లు కొరకు మంజూరు చేస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట హౌసింగ్ ఏఈ సింగ్ వర్టిస్పెక్టర్ మురళి పాల్గొన్నారు.







## ఏపిఎఫ్ఆర్ పోర్టల్‌లో రైతుల నమోదు చేసుకోవాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం అలవలపాడు, జాగర్లమూడి వారి పాలెం గ్రామాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రబీ 2025-26 కాలంలో పంట సాగుచేసిన ప్రతి రైతు, కౌలు రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈనెల 30వ తారీకు లోపు ఏపీ.ఎఫ్.ఆర్ పోర్టల్ లో రైతుల పేర్లు నమోదు చేయించుకోని వారు ఉన్నట్లయితే వెంటనే రిజిస్ట్రేషన్ చేయంచుకోవలని తెలియజేస్తూ ఇంక చేయించుకొని ఎడల వారికి పీఎం కిసాన్ యోజన పథకంలో అందేటటువంటి డబ్బులు ఆగిపోవడానికి అవకాశం ఉన్నది, కావున ప్రతి ఒక్కరూ మీ రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి ఏపీ..ఎఫ్.ఆర్ పోర్టల్ లో మీ పేర్లు నమోదు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో రైతులు మరియు వ్యవసాయ సహాయకులు చిన్నబాబు, టీ గోపి కిరణ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని ఆర్. ఎల్.పురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గల 11కేవీ పెర్ల్ లైన్ నందు నూతన విద్యుత్ లైన్ వేయుచున్నారు. కనుక 11కెవి పెర్ల్ ఫీడర్ లో ఉన్న, ఆర్. ఎల్.పురం మరియు పులికొండ పరిశ్రమల వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ చీమకుర్తి డిఈఈ ఆర్. మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# బాలోత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని యూ.టీ.ఎఫ్ ఆఫీస్‌లో జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య అధ్యక్షతన ప్రకాశం బాలోత్సవ ప్రిప్రెటరీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం యూ.టి.ఎఫ్, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా నిర్వహించనున్నందున జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి, జిల్లా నాయకులు మండ్ల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, విశ్వరూపాచారి హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రకాశం బాలోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి నెల 7 ,8 తేదీలల్లో ఒంగోలు నగరంలోని పి.వి.ఆర్. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలల్లో చదువుతున్న 2.వ తరగతి నుంచి 10.వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి మాట్లాడుతూ అకాడమిక్ ఈవెంట్, కల్చరల్ ఈవెంట్ విభాగాలు ఉంటాయని, ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని, ఆసక్తిగల విద్యార్థులు అప్లికేషన్ పంపించడానికి చివరి తేదీ 2 ఫిబ్రవరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి మాధవి దేవి, జిల్లా మాజీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, జిల్లా సి.పి.ఎస్ కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఆడిట్ కమిటీ మెంబర్ శ్రీనివాసులు, గిద్దలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి,బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి,

ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ హరికుమార్, సీనియర్ నాయకులు జయచంద్రా రెడ్డి, కాశయ్య, సుబ్బరాయుడు, రఘురామి రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ విఆర్ఏ నాగూర్‌వలికి అభినందనలు


సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: జిల్లాస్థాయి ఉత్తమ గ్రామరెవెన్యూ సహాయకుడుగా ఇటీవల మార్కాపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు నుండి ఉత్తమ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్న సిఎస్ పురం పంచాయతీ విఆర్ఏ షేక్ నాగూర్ వలిని మండల రెవెన్యూ అధికారులు,సిబ్బంది అదేవిధంగా పలువురు ఉద్యోగులు, నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



## బాపట్ల విద్యా ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో తెలిసేలా చేసిన యాతం సౌజన్య

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల విద్యా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసిన వెదుళ్ళపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య అని మండల విద్యాశాఖ అధికారి ఎస్ నిరంజన్ అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమగ్ర శిక్ష మనబడి మాసపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ద్వారా మనబడి మాసపత్రికలో ఎడ్యుటైన్మెంట్ అనే శీర్షిక ద్వారా న్యూ ట్రెండ్ సెట్ చేసిన టీచర్స్ అని వినూత్న పద్ధతుల ద్వారా బోధన చేస్తున్న టీచర్లను గుర్తించి ప్రతి నెల ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ శీర్షికలో బాపట్ల మండలం వృక్షనగర్ వెదుళ్ళపల్లి నందు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న యాతం సౌజన్య శీర్షిక ను ఫోటోతో ప్రచురితమైంది అన్నారు. వృత్తి ధర్మాన్ని అంకితభావంతో నిర్వహిస్తూ విద్యార్థులకు సులవైన వినూత్న బోధనను అందిస్తూ విద్యార్థులు విద్య పట్ల ఆకర్షితలయ్యేలా వారి విద్యాభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తున్నారు అన్నారు. గ్యారంటీడీ ఎఫ్ ఎల్ ఎన్ ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులలో స్టేట్ కీ రిసోర్స్ పర్సన్ గా ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. 2025 డిఎస్సి నూతన ఉపాధ్యా యులకు ఇండక్షన్ ట్రైనింగ్ లో శిక్షణ అందించడంలో స్టేట్ అబ్జర్వర్ గా వ్యవహరించారు. ఈ ఆవిష్కరణలో సీఆర్పీలు నాగరాజు ,హరిత ,ఇందిర పాల్గొన్నారు.

## ఆరవ శ్రీధర్‌పై వచ్చిన ఆరోపణలు నిగ్గు తేల్చాలి: ఇక్కుర్తి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ పై వచ్చిన ఆరోపణలను నిజ నిజాలు తేల్చాలని హోం మంత్రి అనిత ను కోరుతామని బాపట్ల జిల్లా జనసేన సీనియర్ నాయకులు ఇక్కుర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ బాధితురాలు ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను,ప్రభుత్వం ఆమెను కూడా అదుపులోకి తీసుకుని విచారించి నిజనిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మేము ఆడవాళ్ళం కాబట్టి ఏది మాట్లాడినా అది జనం నమ్ముతారని అనుకోకూడదు,ఐదుసార్లు అబార్షన్ జరిగిందని మీడియా ముందు మాట్లాడటం మీడియా వాళ్ళడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోవడం బట్టి చూస్తుంటే ఆమె వెనుక ఎవరో ఉండి ఈ నాటకం ఆడిస్తున్నారని శ్రీనివాసరావు ఆరోపిం చారు. దీని వెనుక కచ్చితంగా వైసీపీ హస్తం ఉందని బాధితురాలు ఎమ్మెల్యే ను బెదిరించి రూ 25 కోట్లు కావాలని అడిగారని నియోజకవర్గంలోని వారందరూ అనుకుంటున్నారన్నారు.ఒకవేళ ఎమ్మెల్యే తప్పే చేస్తే అధ్యక్షులు వారు చర్యలు తీసుకుంటారని జనసేన పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని ఇక్కుర్తి గుర్తు చేశారు.హోం మంత్రి అనిత జనసేన పార్టీ వేసిన విధంగా కమిటీ వేసి నిజ నిజాలను ప్రజలందరికీ తెలియజేయవలసిన అవసరం ఉంటుందని శ్రీనివాసరావు కోరారు.



## రాఘవేంద్ర సేవలు ప్రశంసనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘంలో సీనియర్ అసిస్టెంట్ గా,టౌన్ ప్లానింగ్ సెక్షన్లో జి1 గా విధులు నిర్వహిస్తు మేనేజర్ గా పదోన్నతి పొంది చిలకలూరిపేట మున్సిపల్ మేనేజర్ గా వెళ్తున్న సందర్భంగా బుధవారం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ రకరానందన్ రెడ్డి అధికారులు, సిబ్బంది రాఘవేంద్ర ను ఘనంగా సత్కరించారు. కమిషనర్ రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యాలయంలో రాఘవేంద్రరావు అంకితభావంతో, అంకితభావంతో పనిచేసి అందరి మన్నలను పొందారు ప్రమోషన్పై వెళుతున్న రాఘవేంద్ర ఫలితమే ప్రమోషన్ వాడికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియా అధికంగా వాడొద్దు



రేపల్లె, మేజర్‌న్యూస్: యూరియా అధికంగా వాడటం వలన నత్రజని భాస్వరం పొటాషియం పోషకాల అసమతుల్యత పడుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం విజయనిర్మల తెలిపారు బుధవారం మండల పరిధిలోని పేటేరు పంచాయతీలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎరువులు వాడుకొని పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా అధికంగా వాడట వల్ల భూమి సారం తగ్గుతుందని అలాగే నైట్రేట్ కలుషిత నీరు శిశువుల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి వ్యాధులకు కారణం అవుతుందన్నారు. భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు తగ్గి మట్టి జీవశక్తి కోల్పోతుంది అని తెలియపరిచారు. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఏ లక్ష్మీ మాట్లాడుతూ మొక్కజొన్నలు కత్తెర పురుగు యాజమాన్యం గురించి అలాగే అపరాల్లో బంగారు తీగ నివారణ గురించి, రబీ పంటలైనటువంటి మొక్కజొన్న, జొన్న, మినుము ,పెసర పంటలలో పోషక యాజమాన్యం గురించి రైతు సోదరులకు వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు ఈ కాఫ్ బుక్ చేసుకుని ప్రభుత్వం అందించే సబ్సిడీలను పొందాలని సూచించారు.



## అడవులదీవి నూతన ఎస్సైగా శ్రీనివాసరావు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలోని అడవులదీవి నూతన ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా తులసి శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిన్నటి వరకు అడవులదీవి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన బత్తుల బాబురావు బదిలీపై బాపట్ల వెళ్లారు. అడవులదీవి నూతన ఎస్ఐగా తులసి శ్రీనివాసరావు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివ ప్రసాద్ నుకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.





## బాల్య వివాహాలపై అవగాహన

చుండూరు (భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చుండూరు సెక్టర్ సూపర్వైజర్ శకుంతల తెలిపారు. బుధవారం బాల్య వివాహాలపై ఎడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో శకుంతల మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. బాలికలకు 18 ఏళ్లు బాలురకు 21 ఏళ్ల లోపు వివాహాలు చేయరాదన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం జీవో నెంబర్ 30,31,39 తో ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు.కిశోరీ బాలికలకు యుక్త వయసు వరకు వివాహాలు జరపరాదన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో మహిళాభివృద్ధిని అడ్డుకోవటమే: సిడిపివో



మార్టూరు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు చేయడం ద్వారా ఓ మహిళ శారీరక, మానసిక, సాంఘిక, సామాజిక, ఆర్థిక ఎదుగుదలను అడ్డుకోవడమే అవుతుందని వాటి నిర్మూలన సామాజిక బాధ్యతగా స్వీకరించి బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని మార్చడం కోసం కృషి చేద్దామని ఐ.సి.డి.ఎస్ పర్చూరు ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ సుభద్ర పిలుపునిచ్చారు. మార్టూరు లోని వెలుగు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశం లో ఆమె మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు అవుతున్నా దేశంలో ఇంకా బాల్యవివాహాలు జరగటం ఆందోళన కలిగిస్తున్న విషయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రధాన కారణం నిరక్షరాస్యత అని బడి ఈడు బాలికలందరినీ పాఠశాలలో చదివించేందుకు కృషి చేద్దామనిఆమె అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మిషన్ వాత్సల్య స్పాన్సర్షిప్ లబ్ధిదారులను పిలిపించి వారి బ్యాంకు ఖాతాలలో నగదు జమ అవుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో ద్రోణాదుల సెక్టార్ సూపర్వైజర్లు కె.పద్మ, టి. శిరీష అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.





## దేవాలయంలో 9 అధ్యాయాలతో పారాయణ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం భగవద్గీత 9 అధ్యాయాలు పారాయణ చేయడం జరిగిందని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పెనుగొండ నాగరాజు కుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన పారాయణ తొమ్మిది అధ్యాయాలు పూర్తి చేసి స్వామివారి కృపకు పాత్రులమైనట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోవనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పెనుగొండ నాగరాజ కుమారి, సెక్రటరీ సిరం.పద్మావతి, ట్రెజరర్ శిరం.మాధురి దేవి,భక్తులు మానేపల్లి శైలజ కుమారి,తూనుగుంట్ల వాణి నాగ కన్యక,తూనుగుంట్ల మణి, తమ్మన మాధవి,బూర్లె కన్యక కుమారి, మానేపల్లి శశికళ,బొలిశెట్టి శ్రీలక్ష్మి,బూర్లె రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.